# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 4 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 8


## 5న ఛలో పోతిరెడ్డిపాడు.. అనంతలో పోస్టర్లు ఆవిష్కరణ

పాల్గొన్న జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి




**అనంతపురం, ఫిబ్రవరి 03 మనంన్యూస్ ప్రతినిధి :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలన్న డిమాండ్‌తో ఈ నెల 5నవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఛలో పోతిరెడ్డిపాడు' కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లా నంది కొట్కూరు నియోజకవర్గంలోని

మిగతా 2లో

### ఏ మార్చి పేరు మార్చి..

# అను"మతులు లేవ్"!




- అనంతలో పలుచోట్ల అనుమతులు లేని పాఠశాలలు జూనియర్ కళాశాలలు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు
- రూ, వేలు,లక్షల్లో ఫీజులుమ్‌తో మోసపోతున్న విద్యార్థిని విద్యార్థులు
- విద్యామంత్రి అనంతపై దృష్టి పెట్టాలంటున్న ప్రజానీకం

**అనంతపురం,ఫిబ్రవరి 3 మనంన్యూస్:** పేరుకు అనంతపురం కరువు జిల్లా. విద్య పేరుతో జరుగుతున్న దోపిడీలో మాత్రం ముందంజ. కనుచూపు మేర లోనే నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహణ చేపడుతున్న మౌనంగా విద్యాశాఖ ఉన్నతాధికారులు చోద్యం చూడడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థి సంఘాలు సైతం తమ వంతుగా ఎక్కడికక్కడ ఆందోళనలు చేపడుతున్న విద్యాశాఖ అధికారులలో చర్యలు తీసుకుందామనే చలనం లేకపోవడం పై విభిన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతినెలా ఆ విద్యాసంస్థలు, జూనియర్ కళాశాల నుండి పెద్ద మొత్తంలో ఆ శాఖ ఉన్నతాధికారులకు మామూళ్లు అందుతున్నాయన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉదాహరణకు ఇటీవల ఓ ప్రముఖ విద్యార్థి సంఘం నాయకులు అనంతనగరంలోని తేజ జూనియర్‌కళాశాల వద్ద ఆందోళన చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు తదితర విద్యాసామాగ్రి కళాశాల ప్రాంగణంలోనే

మిగతా 2లో



అనుమతులు లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆర్ఐఓ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఓ ప్రముఖ విద్యార్థి సంఘం నాయకుల ఫైల్ ఫోటో

# నియంత నీడన సర్వజనాస్పత్రి




మిగతా 2లో

- ఆధిపత్యం చలాయించేందుకే పరిమితమవుతున్న సూపరింటెండెంట్, ఆర్ఎంవో
- పర్యవేక్షకురాలి పెత్తనం తాళలేకపోతున్న వైద్యులు,సిబ్బంది
- సకాలంలో వైద్యం అందక ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న రోగులు
- కలెక్టర్ సార్ సర్వజన ఆస్పత్రిలో క్షేత్రస్థాయిలో పర్యటించి రోగులకు మెరుగైన సేవలు అందించండి : రోగులు సహాయకుల వేడుకోలు

**అనంతపురం జిల్లా సర్వజన ఆస్పత్రి నుంచి మనం కరస్పాండెంట్ కొత్తూరు లక్ష్మీనారాయణ ఫిబ్రవరి 3 :**

ఉమ్మడి జిల్లా ప్రజలను ఆపత్కాలంలో అమ్మల ఆదుకునే అనంతపురంసర్వజనఆస్పత్రి ఇప్పుడు నియంత నీడలో నిట్టూరుస్తోంది. పర్యవేక్షకురాలి పెత్తనంతో ఇటు వైద్యులు.. అటు నర్సింగ్ స్టాఫ్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న అన్నది కాలంలోనే అందిన కాటికి ఉద్చేయాలన్న ఉద్దేశంతోనే ఆ అధికారిని ఇష్టానుసారంగా సిబ్బందికి డ్యూటీలు మార్చడంతో రోస్టర్ లో సైతం గందరగోళం నెలకొంది. ఆ ఫలితమే ఇప్పుడు రోగులు చెల్లించుకుంటున్న మూల్యం. సోమవారం, మంగళవారంప్రభుత్వసర్వజన ఆస్పత్రిలో సిబ్బంది లేని కారణంగా ఆపరేషన్ థియేటర్ బంద్ అయింది. అంటే సూపరింటెండెంట్ ఏ స్థాయిలో అధికారం వెలగబెడుతున్నారో స్పష్టమవుతుంది. కనీస అవగాహన లేకుండా సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ఆర్ఎంఓ, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇష్టానుసారంగా రోస్టర్లు తారుమారు చేయడం వల్ల వైద్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల ఓ నర్సింగ్ సిబ్బంది ఈమె ఒత్తిడి తాళలేక ఉద్యోగం వదిలి వెళ్ళిపోతానని రాసి తీసుకెళ్లిన కాగితాన్ని కూడా కనీసం చూడకుండా విసిరివేయడంపట్లఆనర్స్‌కన్నీటి పర్యంతమైంది. ఇలాంటి కన్నీటి వెతలు సిబ్బందిని కదిపితే కోకొల్లలు వినిపిస్తాయి. అయినా నియంత నీడన కునారిల్లుతున్న సర్వజన ఆస్పత్రిని ఎవరు కాపాడు తారు..?





**తులసమ్మ మారాలా బుక్కపట్నం మండలం సత్యసాయి జిల్లా..**

# చిట్టేడివిని తలపిస్తున్న మార్కెట్ యార్డ్...

➲ అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా.. ➲ పాలకవర్గం దృష్టి సారించాలి ➲ రూ. కోటి బకాయిలు వసూలు ఎప్పుడో..?



మార్కెట్ యార్డ్ కు ఆదాయ మార్గాలు ఉన్నప్పటికీ అధ్వానంగా మార్చేశారు. పిచ్చి మొక్కలు,చిట్టేడివిని తలపిస్తున్న ముళ్ళపొదులు విస్తారంగా పెరిగాయి. చుట్టూ ఉన్న కాలనీవాసులకు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతున్నాయి. అధికారులు చూసి చూడనట్లు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. కనీసం పాలకవర్గమైన దృష్టి మళ్లించి ఏపుగా పెరిగిన ముళ్ళ పొదలను తొలగించి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తారని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు.ధర్మవరం మార్కెట్ యార్డ్ విశాలమైన మైదానంలో భవనాలు, గోదాములు నిర్మాణం చేశారు.




మిగతా 2లో

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** రైతులు పండించిన పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేకున్నప్పుడు మార్కెట్ యార్డులోని గోదాముల్లో నిలువ చేసుకొని... ధరలు పలికినప్పుడు గిట్టుబాటు ధరలతో రైతులు అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని ఈ మార్కెట్ యార్డులు

## చిట్టేడివిని తలపిస్తున్న మార్కెట్ యార్డ్...

ఏర్పాటు చేయడం జరిగింది. కాలక్రమమైన ప్రకృతిలో పెను మార్పులు చోటు చేసుకోవడం వల్ల పంట దిగుబడి తగ్గిపోయింది. పండించిన పంటలు ఎప్పటికప్పుడు రైతులు పొలాల వద్దనే వ్యాపారులకు విక్రయిస్తున్నారు. దీంతో మార్కెట్ యార్డ్లు బోసిపోయాయి.

**అన్నదాతలు తగ్గారు...** అద్దెకు గోదాములు ఇచ్చారు.. అన్నదాతల కోసం రూ కోట్లు వ్యయంతో నిర్మాణం చేసిన గోదాములు పంట దిగుబడి తగ్గడంతో... రైతుల కోసం నిర్మించిన గోదాములు ప్రభుత్వ నిలువ కేంద్రాలకు, ప్రైవేటు వ్యక్తులకు అద్దెకిస్తున్నారు. మార్కెట్ యార్డ్ కు ఆదాయ వనరులుగా అద్దెలు వస్తున్నాయి. మామిడి దిగుబడి సీజన్లో వ్యాపారులకు అద్దెకివ్వడం జరుగుతుంది. సక్రమంగా హద్దులు వసూలు చేయకపోవడం వల్ల దాదాపు రూ.కోటి రూపాయలు అద్దె బకాయిలు రావాల్సి ఉన్నట్లు సమాచారం. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం దృష్టి కేంద్రీకరిస్తే మార్కెట్ యార్డుకు రావలసిన బకాయి వసూలు రావడంతో మరింత అభివృద్ధి పనులు చేయడానికి దోహదపడతాయి.

**ప్రస్తుతం అద్దెకు ఉంటున్న భవనాలు ఇవే..** మార్కెట్ యార్డ్లో పౌరసరఫరా శాఖ, బ్యాలెట్ బాక్సులు నిలువ గోదాము, ఆర్టీవో ఆఫీస్, కందుల విక్రయ కేంద్రం, ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇవ్వడం జరిగింది. వీటితో పాటు బత్తలపల్లి,రాళ్ల అనంతపురం వద్ద వ్యవసాయ మార్కెట్ తనిఖీ కేంద్రాల ద్వారా ఆదాయ మార్గాలు ఉన్నాయి. ప్రతినెలా రూ. లక్షల ఆదాయం ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదు.



## ఏ మార్చి పేరు మార్చి.. అను"మతులు లేవ్"!

అమ్ముతున్నారని, ఇదే కాక ఒకచోట కళాశాల నిర్వహణకు అనుమతి తీసుకొని రెండు మూడు చోట్ల భారీ భవంతులలో అదే పేరుతో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా కళాశాల నిర్వహిస్తున్నారని ఘాటుగా పలు ఆధారాలతో విమర్శించారు. అదేవిధంగా కళ్యాణదుర్గం రోడ్డు మొదట్లోనే ఓ పాఠశాల అక్కడ చదువుకున్న పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి మరో పాఠశాలలో ( రాచానపల్లిలోని పాఠశాలలో ) టిసిలు ఇపిస్తూ ఉండడం గమనార్హం. ఇలా చెప్పుకుంటూ పోతే అనంతనగరంలోనే అనుమతులు లేని గీతం కళాశాలను శ్రీగీతంగా, ప్రభుత్వ అనుమతులు లేని పేరు మార్చిన సైనిక్ పాఠశాలలు, కళాశాలలు ఎన్నో అనంత నగరంలో యదేచ్చగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖలోని ఆర్ ఐ ఓ, ఎంఈఓ, డీఈవో ఎవరికివారు తాము ఇంతే అన్నట్లుగా నెల, ఏడాది మాముళ్లకు అలవాటు పడి అనుమతులు లేని పాఠశాలలు, కళాశాలపై చర్యలు తీసుకోవడం మానేశారనే బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అనంతనగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆ అనుమతులు లేని పాఠశాలలు, కళాశాలకు సంబంధించి అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందుతున్న సమాచారంతో మరో కథనంతో పాఠకుల ముందుకు మీ మనం న్యూస్.

# నియంత నీడన సర్వజనాస్పత్రి

గత వారం రోజుల క్రితం ప్రభుత్వ సర్ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో కాలు బాగాలేక అడ్మిట్ అయ్యాను. నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రవర్తన బాగా లేకపోవడం వల్ల ఇష్టానుసారం రోస్టర్ వేయడం వల్ల మాకు తీవ్ర ఇబ్బందులు అయ్యా యని తులసమ్మ వాపోయింది. మాకు ఎప్పుడు ఆపరేషన్ చేస్తారో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నామని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ సార్ గారు ఒకసారి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆసుపత్రి వద్దకు వచ్చి పూర్తి వివరాలు తెలుసుకొని ఆపరేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.

**ఇందుమతి అనంతపురం పాతూరు సున్నం గేరు..** గత వారం రోజుల క్రితం ఇందుమతికి చెయ్యి విరిగిపోయి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చేరింది. సోమవారం ఆర్తో వార్డులో పని చేస్తున్న ఓటీ నర్సింగ్ సిబ్బంది, ఎంఎన్ఓ లు లేకపోవడం వల్ల నా ఆపరేషన్ క్యాన్సిల్ అయినదని ఇందు మతి తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి మాకు ఆపరేషన్ చేయించాలని, ఆర్తో ఓటీకి సిబ్బందిని ఇవ్వాలని ఇందుమతి కోరారు. నేను అన్ని రక్త పరీక్షలు, ఈసీజీ తీపిచ్చుకున్నానని. ఆపరేషన్ అయిపోతుందంటే ఇక్కడికి వచ్చాక సిబ్బంది లేకపోవడం వల్ల నేను నిరాశ చెందానని ఇందుమతి తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇప్పటికైనా సర్వజన ఆస్పత్రిలో జరుగుతున్న నిర్లక్ష్యం పైన చర్యలు తీసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కోరారు.

**నా ఆపరేషన్ ఆగిపోయింది తాడిపత్రి రత్నమ్మ....** గత మంగళవారం రోజు వచ్చి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఎడమ చేతి నరం




జరిగినదని వైద్యులు చెప్పడంతో ఆర్తో విభాగంలో అడ్మిట్ అయ్యాను. మంగళవారం ఆర్తో ఆపరేషన్ చేయించడానికినేనుఅన్ని పరీక్షలు చేయించుకున్నా నని, రక్త పరీక్ష, ఈసీజీ, 2 డి ఎకో అన్ని పరీక్షలు చేయించుకొని వచ్చానని రత్నమ్మ తెలిపారు. కానీ ఆర్తో ఓటీకి వెళ్లగా ఇక్కడ ఆపరేషన్ థియేటర్ లో పని చేసే వాళ్ళు లేక నా ఆపరేషన్ ఆగిపోయి నదని రత్నమ్మ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత వారం రోజుల నుండి మేము తాడిపత్రి నుంచి వచ్చి ఇక్కడే ఉన్నా కూడా మంగళవారం రోజు ఆపరేషన్ థియేటర్ వరకు తీసుకెళ్లి సిబ్బంది లేరని నా ఆపరేషన్ క్యాన్సిల్ చేశారని రత్నమ్మ తెలిపారు.జిల్లాకలెక్టర్‌సార్ చొరవ చూపి ఆపరేషన్ చేయించి ఇంటికి పంపించాలని ఆమె కోరారు.

**సూపరింటెండెంట్ అవగాహనరాహిత్యం..**




ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో శాన్వాజ్ అనే ఎం న్ ఓ ప్రస్తుతం సైకియాట్రీకి సంబంధించిన మందులు వాడుతున్నాడు. కానీ ఈ పేషెంట్ ను తీసుకువెళ్లి ఆర్థో ఓటిలో వేస్తే డ్యూటీ ఎలా చేస్తారని వైద్యులు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా కేవలం సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ వల్లే జరిగినదని వైద్యులు వాపోతున్నారు. అవగాహన రాహిత్యం వల్ల ఇలా ఆసుపత్రి గబ్బు బడుతున్నదని వైద్యులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. సూపర్డెంట్, ఆర్ఎంఒ నిర్లక్ష్యం వల్ల మేము మేము పనిచేయ లేకపోతున్నామని వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మేము చేసే ప్రతి పనిలో ఆర్ఎంవో పెత్తనంఏమిటని సీనియర్ రైతులు మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర డిఎంఈ డాక్టర్ రఘునందన్ సర్వజన ఆస్పత్రిలో జరుగుతున్న సూపర్డెంట్, ఆర్ఎమ్ఓ నిర్లక్ష్యం పై చర్యలు తీసుకోవాలని సీనియర్ వైద్యులు తెలిపారు.

**జిల్లా కలెక్టర్ సర్వజన ఆస్పత్రిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలి : రోగుల వేడుకలు..**

సర్వజన ఆస్పత్రిలో ఆదిపత్య ధోరణితో వ్యవహరిస్తున్న సూపరింటెండెంట్,ఆర్ ఎం ఓ వల్ల రోగులకు వైద్యం మృగ్యమౌతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సర్వజన ఆస్పత్రిలో క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యలను పరిష్కరించడంతోపాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని రోగులు వేడుకుంటున్నారు. మరి కలెక్టర్.. రోగులు వారికి సహాయకుల వేడుకోలు మన్నిస్తారా..? సర్వజనాస్పత్రి సమస్యకు పరిష్కారం చూపుతార వేచి చూడాలి.

## 5న ఛలో పోతిరెడ్డిపాడు.. అనంతలో పోస్టర్లు ఆవిష్కరణ

పోతిరెడ్డిపాడు గ్రామం వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఇందుకు సంబందించిన పోస్టర్లను మంగళవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి 'ఛలో పోతిరెడ్డిపాడు' పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను పరిరక్షిస్తూ 9.6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడం కోసం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో 'రాయలసీమ ఎత్తిపోతల పథకం' ప్రారంభించడం జరిగిం దన్నారు.తెలంగాణ తరహాలోనే శ్రీశైలంలో 800 అడుగుల నీటి మట్టం నుంచి రోజుకు 3 టీఎంసీలు చొప్పున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కుడి ప్రధాన కాలువలోకి నీటిని ఎత్తిపోసేలా దాదాపు రూ.3700 కోట్లతో వైసీపీ పాలనలోనే పనులు ప్రారంభం కావడం జరిగిందన్నారు. గతంలో వైఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో రాయలసీమ జిల్లాలకు తాగు, సాగునీరు అందించాలన్న లక్ష్యంతో హంద్రీనీవా పనులు సాగాయన్నారు. పోతిరెడ్డి హెడ్ రెగ్యులేటర్‌ను 10 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 40 వేల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులకు చంద్రబాబు సమాధి కట్టారని ఆయన ఆరోపించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన రహస్య ఒప్పందంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను చంద్రబాబు ఆపేశారన్నారు.ఈ విషయాన్ని స్వయంగా రేవంత్‌రెడ్డే చెప్పారన్నారు.వైఎస్ జగన్ రాయలసీమకు నీటిని అందించాలన్న సంకల్పంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు చేపడితే, చంద్రబాబు మాత్రం పనులు ఆపేసి రాయలసీమకు ద్రోహం చేస్తున్నారన్నారు.

హంద్రీనీవా వెడల్పుతో పాటు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు చేపట్టాలన్న డిమాండ్‌తో ఈనెల 5న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని పోతిరెడ్డిపాడులో బహిరంగ సభ నిర్వహిస్తున్నా మన్నారు.అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రైతుల భూహక్కులకు..పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**గోరంట్ల ఫిబ్రవరి 03 మనంన్యూస్ :**
రైతుల భూహక్కులకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. గోరంట్ల మండలం, జవ్వులదిన్నె గ్రామం లో నూతన పట్టాదారు పాసు పుస్తకాలు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మంగళవారం పంపిణీ చేశారు. మంగళవారం గోరంట్ల మండలం, జవ్వులదిన్నె గ్రామం లో నిర్వహించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూడ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూముల కొనుగోలు సమయంలో సర్వే చేయించుకోకపోవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, భూమిని కొనేటప్పుడు తప్పనిసరిగా సర్వే చేయించుకొని, కొనుగోలు చేసిన మేరకే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు, ప్రజలకు సూచించారు. సర్వే చేయ కుండా భూమి కొనుగోలు చేస్తే పత్రాల్లో ఉన్న వివరాలకు, భూమిపై ఉన్న వాస్తవ పరిస్థితికి తేడాలు వస్తాయని తెలిపారు. ఈ సమస్య రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లోనూ విస్తృతంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో సర్వేయర్ అందు బాటులోఉంటారని,సర్వేకుదరఖాస్తు చేసుకు న్నప్పుడు నోటీసు జారీ అవుతుందని, నోటీసు రోజున రైతులు హాజరైతే వారం రోజుల్లో సర్వే పూర్తవుతుందని తెలిపారు. సబ్ డివిజన్ సర్వేను 15 రోజుల్లో, నూతన పట్టాదారు పాసు పుస్తకం జారీని 30 రోజుల్లో పూర్తి చేయాల్సిన నిబంధనలు ఉన్నాయని వివరించారు.భూ సంబంధిత సేవలైన సర్వే, మ్యుటేషన్, అడంగల్, 22-ఏ చుక్కల భూములు,తదితర పథకాలసేవలుగ్రామ సచివాల యాల్లోని డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా, వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా కూడా అందు బాటులో ఉన్నా యని తెలిపారు. ఈ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రీ-సర్వే సమయంలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో నోటీసులు జారీ చేసి, రోవర్




సహాయంతో కొలతలు తీస్తారని, వచ్చిన విస్తీర్ణ వివరాలను సంబంధిత రైతులకు తెలియజేస్తారని



చెప్పారు. ముఖ్యంగా సర్వే సమయంలో హద్దులు కొలిచేటప్పుడు రైతులు తప్ప నిసరిగాపాల్గొనాలనికలెక్టర్‌సూచించారు.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ మారుతి మాట్లాడుతూ భూ రికార్డుల పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎంపీపీ, తహసీల్దారు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

# 8న నీలకంఠా పురంనకు ప్రముఖ ప్రవచన కర్త శ్రీ గరికిపాటి నరసింహారావు రాక

### – దేవస్థానముల అర్చకులు శ్రీనివాస్ నరేష్ బట్టర్‌లు



**మడకశిర, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** ఇదే నెల 8న ఆదివారం నీలకంఠాపురం దేవస్థానములలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త మహా సహస్రావధాని,పద్మశ్రీ పురస్కార గ్రహిత డాక్టర్ శ్రీ గరికిపాటి నరసింహరావు వస్తున్నట్లు దేవస్థానముల అర్చకులు శ్రీనివాస్, నరేష్‌బట్టర్‌లుతెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నీలకంఠాపురం దేవస్థాములు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమశీ నీలకంఠాపురం దేవస్థానములు ఆవరణంలో ఆదివారం సాయంకాలం 4గంటలకు జరిగే ఆధ్యాత్మిక ప్రవచనల కార్యక్రమంలో ప్రముఖ ప్రవచన కర్త డాక్టర్ శ్రీ గరికపాటినరసింహరావువారిప్రవచనాలు ఆలకించి పునీతులు కావాల్సిందిగా వారు కోరారు. ఈ జ్ఞానయజ్ఞంలో భక్తులు, అధిక సంఖ్యలో ప్రజలు సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి కార్యక్రమంను జయ ప్రదం చేయాల్సిందిగా దేవాస్థానములు అభివృద్ధి కమిటీ నిర్వాహకులు కోరారు.

# వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు మృతి



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 3 మనంన్యూస్** : ధర్మవరం పట్టణంలోని 17వ వార్డు సంజయ్ నగర్ కు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుగ్గ నాగభూషణ (55) ఆకస్మికంగా మృతి చెందాడు. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులతో వారి ఇంటి వద్దకు చేరుకొని, మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం కుళ్లాయప్ప, శ్రీనివాస్ రెడ్డి, మాసపల్లి సాయికుమార్, పెద్దిరెడ్డి శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్యారగొండనహల్లిలో రత్నగిరి శ్రీ కొల్లాపురమ్మ జాతర మహోత్సం



**అగళి, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** అగళి మండలం, నరసశీబుది పంచాయతీ గ్యారగుండనహళ్లి గ్రామంలో మంగళవారం రత్నగిరి శ్రీ కొల్లాపూర్మ జాతర మహోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ ఛైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ మాజీసర్పంచ్,మడకశిర మండలం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గుండుమలచంద్రప్ప, అగళి జెడ్పిటిసి ఉమేష్ ఆచారి, తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు.స్థానిక టిడిపి నాయకులు వారికి శాలువా కప్పి పూల హారాలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు అమ్మవారి విందు భోజనం లోపాల్గొనిప్రసాదంస్వీకరించారు. ఈ కార్యక్రమంలోఅగళి, గుడిబండ టిడిఎ మండలకన్వీనర్లుమధుడితిప్పేస్వామి, లక్ష్మీనరసప్ప, సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, మద్దనకుంటప్ప, ఇనగ లూరు మాజీ సర్పంచ్ శివకుమార్, నాయకులుశ్రీనివాసులు,జయన్న,సన్నమారప్ప,గోపీనాథ్,వెంకటేశప్ప, రంగ స్వామి,అగళిమండలం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించిన యుటిఎఫ్

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** ఈ పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయ డిమాండ్లను ముఖ్యమంత్రి కి తెలియజేసే ప్రక్రియను ప్రారంభించామని రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రమావత్ రామకృష్ణ నాయక్ తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కేంద్రం పిలుపుమేరకు మంగళవారం ధర్మవరం పట్టణంలో పలు పాఠశాలల్లో పిఆర్సి ఇతర ఆర్థిక డిమాండ్లపై ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డుఉద్యమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల అయినప్పటికీ ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనాలపై స్పందన లేకపోవడంతో ఇప్పటికే పలు మార్లు ప్రభుత్వానికి, అధికారులకు ప్రాతినిథ్యం చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ఉద్యమ బాట పట్టవలసి వచ్చిందన్నారు. పిఆర్‌సి కమిషన్ ఛైర్మన్ నియమించాలిలిపెండింగ్ డిఏ లను మంజూరు చేయాలి. 29% మధ్యంతర భృతి ప్రకటించాలి. ఉద్యోగుల పెన్షనర్ల బకాయిల చెల్లింపునకు రూట్ మ్యాప్ ప్రకటించాలిలిసిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్‌విధానాన్నిఅమలు చేయాలిలి2004 ముందు నియామకం ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.లిఫిబ్రవరి 15 వ తేదీ లోపల ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే ఫిబ్రవరి17నఛలోవిజయవాడ కార్యక్రమాన్నిపెద్ద ఎత్తున మరో బిటిఎస్ ఉద్యమంగా మార్చి స్పందించేలా కొనసాగుతుందని యుటిఎఫ్ నాయకులు తెలియజేశారు. లిఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మేరీవర కుమారి, జిల్లా కార్యదర్శినాగేంద్రమ్మ,ప్రధానోపాధ్యాయులు జ్యోతి లక్ష్మి,ధర్మవరంపట్టణఅధ్యక్ష ప్రధాన కార్య దర్శులు జింకా హరికృష్ణ, రామాంజ నేయులు ,రామకృష్ణ, హరిశంకర్,మల్లికార్జున,లక్ష్మయ్య,అజ య్‌కుమార్, రాంప్రసాద్, ప్రదీప్ , సాయి గణేష్, ఆదిశేషయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# చిన్న చిట్కాతో...పండు తినేయొచ్చు...!

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 3, మనంన్యూస్:** ధర్మవరం పట్టణం శివరాం నగర్ కాలనీకి చెందిన రాయపాటి ఉమాదేవి పెరటి తోటలో అరటి గెలలు దిగుబడివచ్చింది.వీటికిఎలాంటిరసానిక మందులు వినియోగించు కోకుండా.. ప్రకృతి సిద్ధంగా పండు పండేలా చిన్న చిట్కా పాటించారు. ప్లాస్టిక్ సంచిలోకి నాలుగు వెల్లుల్లి గడ్డలు నాలుగు భాగాలుగా కత్తిరించి అందులో వేశారు. అనంతరం అరటి గెలలను ఉంచి పై భాగంలో సంచి బిగించారు. నాలుగు రోజులుపాటువాటినిఅలాగేఉంచడంతోపచ్చిగా ఉన్న అరటి గెల తినే పండ్లుగా తయారయింది. ఎలాంటి రసాయనిక మందులు వాడకుండా ఇలా చేయడం వల్లరుచికరమైన పండ్లతో పాటు ఆరోగ్యకరంగా ఉంటుందని ఆమె తెలిపారు.





# ప్రభుత్వ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరశీ కోసం పాటుపడుదాం

### – మడకశిర తాలూకా ఏపీ ఎన్‌జీజీఓల సమావేశంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు



**మడకశిర, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** ప్రభుత్వ ఉద్యోగస్తుల సమస్యలు పరిస్కారం దిశగా పాటుపడుదామని ఏపీ ఎన్జీజీఓల శ్రీ సత్యసాయి జిల్లా సంయుక్త కార్యదర్శి సిగ్భతుల్లా తెలిపారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో మంగళవారం మడకశిర నియోజకవర్గం ఏపీ ఎన్జీజీశీల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు తాలుకా కార్యవర్గ సభ్యుల పరిచయం, ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగులు పెన్షనర్లకు డిఏ అర్రేర్స్ బకాయిలు ఇంతవరకు జమకాని సమస్యపై, ప్రభుత్వం నుండి ఉద్యోగులకు మరియు రిటైర్డు అయిన ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న గ్రాట్యుటీ,సరెండర్ లీవ్, ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, ఏపీజి ఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో చెల్లిశిచి,12 వ పి ఆర్ సి కమిషన్ వేసి ఐఆర్ ఇవ్వవలసినదిగా జిల్లా, రాష్ట్ర స్థాయి ఉద్యోగ సంఘాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విదంగా కృషి చేసేవిదంగా చర్చించారు. అదే విదంగా సిపిఎస్ ఉద్యోగులకు ఓపిఎస్ వర్తింప చేయాలని, గత ప్రభుత్వంలో కాంట్రాక్ట్‌ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న సమస్యను పరిష్కరించి కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, గ్రామ/వార్డ్ సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ చానెల్, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి, వైద్య ఆరోగ్య శాఖ నందు ఎన్ ఎచ్ ఎం/ఎన్‌టిఇపి క్రింద పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జిల్లా మరియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులద్వారాప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్యవర్గ సభ్యులు కోరరు. అదేవిధంగా ఈ నెల 8న ఆదివారం విజయవాడలో జరుగు రాష్ట్ర ఏపీ ఎన్జీజీఓల కార్యవర్గం ఎన్నికలకు మడకశిర తాలుకాకార్యవర్గసభ్యులు, అన్ని శాఖల ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై మన ఏ.విద్యాసాగర్ వారి ప్యానెల్ కు మద్దతు తెలియజేయాలని వారు కోరారు.మడకశిర మండలంలోని గౌడనహల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల విడుదలైన గ్రూప్ -2 ఫలితాలలో ఉత్తీర్ణులై సచివాలయం నందు గాడ్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపికైన సావిత్రి, గోవిందాపురం గ్రామ పంచాయతీ నందు డిజిటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ గ్రూప్ -2 నందు ఏపీ డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్ నందు జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికైన మోతీలాల్ నాయక్ లను మడకశిర తాలుకా ఏపీ ఎన్జీజీఓల కార్యవర్గం తరపున వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సమావేశం నందు మడకశిర తాలుకా అధ్యక్షులు ఎల్.రాము, కార్యదర్శి ట్రెసరీ హరినాథ్ ,అసోసియేట్ అధ్యక్షులు ఎస్.అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ లు ఎస్ రమేష్ నాయక్, ఏ వి.రాజేష్ బాబు, జాయింట్ సెక్రటరీలు యం.దిలీప్ కుమార్,బి. షిఫా కౌసర్,సి ఎస్.మల్లప్ప, ఉమెన్ సెక్రటరీ జి.మల్లీశ్వరి, ట్రెజరర్ బిటి నలినాక్షి, తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# 20లోపు ఈ పంట నమోదు చేసుకోవాలి

**ఆత్మకూరు ఫిబ్రవరి 2 మనంన్యూస్ :** ఈనెల 20వ తేదీ లోపు ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులు జిఎం అల్తాఫ్ అలీ రైతులకు సూచించారు మంగళవారం మండల పరిధిలోని తలుపుదీరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సంచాలకులు హాజరయ్యారు ఇందులో భాగంగా పంట పొలాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 20వ తేదీలోపు ఈ పంట నమోదు చేసుకుని ఏపీ ఎఫ్ ఆర్ మరియు ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్నిత కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను రైతులకు చేరువేయాలని రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్ జ్యోతి కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు రాము అక్కమ్మ రైతు సేవా కేంద్రం సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు



# చిన్నారులు రోడ్డుపై వాహనాలు నడపరాదు

**రాప్తాడు,ఫిబ్రవరి 3,మనం న్యూస్:** జాతీయ రహదారులు...గ్రామీణ దారులలో చిన్నారులు వాహనాలను నడప రాదని రాప్తాడు సీఐ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం రాప్తాడు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ చిన్నారులు రహదారులలో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించి నిత్యం పర్యవేక్షించి మంచి అలవాట్లు నేర్పాలన్నారు. యువకులు వాహనాలు నడిపేందుకు తప్పని సరిగా డ్రైవింగ్‌లైసెన్సులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. వాహనాలు నడిపే సమయంలో నియమాలు పాటించి నడపాలని సూచించారు. రెండు రోజులు కిందట జాతీయ రహదారిలో వాహనాలు నడిపిన కొంత మంది చిన్నారులను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పజెప్పారు.



## వార్డులో సమస్యలు పరిష్కరించాలి

### మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన 25వ వార్డు టీడీపీ నాయకులు



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** తెలిజేశారు.ప్రదానంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీదిలైట్ల సమస్య లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ కు భీమనేని ప్రసాద్ నాయుడు, అవార్డు ప్రజలు విన్నవించారు. మంగళవారం ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్నవెంకటరణయ్యను వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వార్డులోని పలు సమస్య లను విన్నవించారు. పట్టణంలోని 40వార్డులకంటే 25వ వార్డులో అత్యధిక జనాభా ఉందని, ఓటర్లు ఉన్నారని వారు కమిషనర్ కు. స్పందించిన కమిషనర్ వార్డు లో సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. నాయకులు సహకరిస్తే మున్సిపాలిటీ ని అబివృద్ధి చేయవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చీమల రామాంజి, గద్దం సూరి, క్లస్టర్ రామాంజి, రవి, భీమా పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో నియమాలు పాటించాలి

### - ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి అరుణకుమారి



**రాప్తాడు,ఫిబ్రవరి 3,మనంన్యూస్ :** అంగన్వాడి కేంద్రాలల్లో ప్రభుత్వ నియమాలు పాటించి చిన్నారుల కు సేవలు అందించాలని ఐసిడిఎస్ ఇన్చార్జి పిడి అరుణ కుమారి తెలిపారు. మంగళవారం ప్రసన్నాయపల్లి అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. అధికారులు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేస్తామని, తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్ వాడి కేంద్రాలకు పంపించాలన్నారు. మూడు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను విధిగా అంగన్వాడీ కేంద్రాలల్లో చేర్పించాల న్నారు. ఆటపాటలతో కూడిన విద్యతోపాటు సకాలంలో పౌష్టికాహారం అందించి ఆరోగ్యకరంగా ఎదిగేందుకు సూచనలు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ ఉమాశంకరమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీవాణి, అంగన్వాడి కార్యకర్తలు సూర్యకళ, సరోజ పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** ధర్మవరం పాండురంగస్వామి గుడి వీధికి చెందిన అంబాభవాని దేవాలయం మాజీ అధ్యక్షులు కీ.శే సఫారు లక్ష్మణ రావు (78) మరణించగా విషయం తెలుసుకున్న విశ్వదీప సేవా సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులను నేత్రదానంపై అవగాహన కల్పించారు. అనంతం అనంతపురం రెడ్ క్రాస్ డివై కుల్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ ఆధ్వర్యంలో టెక్నీషియన్ జి రాఘవేంద్ర కంటి కార్నియా సేకరించడం జరిగింది . నేత్రదానానికి సహకరించిన దాత భార్య జయలక్ష్మి కుమారుడు శివరాం మూర్తి, కుమార్తె భారతి, కోడలు చైతన్య, మరియు రామచంద్ర, రాచూరే సుధాకర్ రావు, నాగరాజు రావు, విశ్రాంతి ఉద్యోగి కరెంటు ఇంజనీర్ సురేష్ కి సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోట్ల్కమొరం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షులు గాజుల సురేష్, ఉపాధ్యక్షులు టి చంద్రశేఖర్ రెడ్డి . జూజారు రఘు జి ధనుంజయ, వెంకటేష్, కేశవరెడ్డి, సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# దేశీ విత్తనాలకు ప్రత్యేక మద్దతు ధర కల్పించాలి

**- డెక్కన్ సంస్థ ప్రతినిధి లక్ష్మమ్మ చేతుల మీదుగా కొర్రల కిచిడి, సామల పాయసం రుచి చూసిన మాజీ మంత్రి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి**



**మడకశిర, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** దేశీ మరియు సహజ విత్తనాలతో పండించే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వాలు ప్రత్యేక కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) కల్పించి, ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దపీట వేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు.హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో దేశీ విత్తనాలపై జరిగిన వర్క్ షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన చేతుల మీదుగా 'విత్తన పండుగ' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిత్తన గ్రామాలు ప్రతి మండలంలో ఒక 'విత్తన గ్రామాన్ని' అభివృద్ధి చేయాల్సిన అవసరంఎంతైనాఉందన్నారు.ప్రభుత్వ ప్రోత్సాహం దేశీ విత్తనాల పరిరక్షణలో సీజీఆర్ (సిజిఆర్) వంటి పౌర సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. ప్రభుత్వాలే చొరవ తీసుకొని ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఆరోగ్య భారతం కోసం రసాయన రహిత వ్యవ సాయం ద్వారానే ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని ఆయన ఆకాంక్షించారు. డెక్కన్ డెవలప్ మెంట్ సొసైటీ ద్వారా చిరు ధాన్యాలతో చేసిన వివిధ రకాల వంటకాలను రుచి చూడాల్సిందిగా ఆ సంస్థకు చెందిన ప్రతినిధి లక్ష్మమ్మ కోరడంతో ఆయన సరే ఆనందశీతో కొర్రలకిచుడి,సామల పాయసంను రఘువీరారెడ్డికి లక్ష్మమ్మ స్వయంగా తినిపించి రుచి చూపించారు. ఈసందర్భంగారఘువీరారెడ్డికి రైతు ప్రతినిధులు, ప్రెస్ కౌన్సిల్ ప్రతినిధులు తదితరుల ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాన వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు రైతునేస్తం వెంకటేశ్వరరావు,దొంతి నర్సింహారెడ్డి, కృష్ణప్రసాద్ (సహజ సమృద్ధి), లక్ష్మమ్మ (డీడీఎస్), లీలారెడ్డి, లక్ష్మారెడ్డి (సీజీఆర్), సమాచార చట్టం మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకోండి

### - అగలి ఏఓ నాగరాజు



**అగళి, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఫార్మర్ రిజిస్టర్‌లో మండలంలోని రైతులు తమ వివరను నమోదు చేసుకోవాల్సిందిగా అగలి మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు తెలిపారు.పొలం పిలు స్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని హల్లికెర, గొల్లహట్టి గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రీ జీవన ఎరువులు, యూరియా వాడకం, ఈ పంట నమోదు, ఏపీ ఎయిమ్స్,పాడిపంటలు గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగాఏఓమాట్లాడుతూ మండలం లో దాదాపు పదివేల మంది రైతులు ఉంటే ఇప్పటిదాకా ఐదు వేల మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే పిఎం కిసాన్ లబ్ది పొందుతూ ఇంకా ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు 1100 మంది ఉన్నా రన్నారు. వారందరూ కూడా అర్హత ఉన్నట్లయితే వెంటనేఫార్మర్‌రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పెండింగ్ ఉన్న రైతుల వివరాలు రైతు సేవా కేంద్రం దగ్గర అందుబాటులో ఉన్నాయన్నారు. మిగతా భూమి ఉన్న ప్రతి రైతు కూడా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి వాళ్ళ పట్టాదారు పాసుపుస్తకం, 1 బి ,ఆధార్ కార్డు, మరియు ఆధార్ కార్డు కి లింక్ అయిన ఫోన్ నెంబర్ ఉండే ఫోన్ తీసుకొని వెళ్లి ఆధార్ ఓటిపి లేదా బయోమెట్రిక్ ద్వారా కానీ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్నట్లయితే రైతుకు 11 సంఖ్యలు ఉన్నటువంటి విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుందన్నారు. ఇది రాబోయే రోజులలో పిఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకాలన్నా మరియు రైతులకు సంబంధించినటువంటి ఎరువులు,విత్తనాలు, పంట నమోదు, యంత్ర పరికరాలు బ్యాంకు ఋణాలు, మరియు అన్ని రకాల రైతుల ప్రభుత్వ పథకాలు లబ్ధి పొం దాలంటే ఇది కచ్చితంగా ఉండాలన్నారు. కాబట్టి పెండింగ్ ఉన్న రైతులందరూ కూడా త్వరగా నమోదు చేసుకోవాల్సిందిగా, అలాగే ఇప్పటి దాకా మండలంలో 60 శాతం ఈ పంట నమోదు అయిందని, మిగతా రైతులు కూడా పంట నమోదు చేసుకోవాలన్నారు.ఏపీ ఎయిమ్స్ యాప్, పాడిపంటలు మాసపత్రిక, పాడిపంటలు యూ ట్యూబ్ ఛానల్ యొక్క ఉపయోగాలు గురి ంచిరైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. రాగి పొలాలను రైతులతో కలిసి సందర్శించి జీవన ఎరువులు అయినటువంటి ద్రవరూప ఫాస్ఫరస్, ద్రవరూప పొటాష్ ఎరువులు వాడడం ద్వారా భూమిలో ఉన్నటువంటి సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది భూమిలో మొక్కకు ఉపయోగపడనటువంటి ఫాస్ఫరస్, పొటాష్ దీంతో పాటు మిగతా ఎరువులు కూడా మొక్కకు పుష్కలంగా లభించి మొక్క ఎదుగుదలకు బాగా ఉపయోగపడతాయని వీటిని పశువుల పేడ లో కలిపి నీడలో పెట్టేసి తర్వాత పొలంలో చల్లినట్లయితే మంచి ఫలితం ఉంటుందని రైతు సోదరులందరూ కూడా యూరియా మరియు మిగతా ఎరువుల వాడకాన్ని తగ్గించి అవసరమైన వరకు మాత్రమే వాడుతూ జీవన ఎరువులు ఘన, ద్రవ జీవమృతాలు ఉపయోగించి పెట్టుబడిని తగ్గించుకుని,అధిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు,రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ దుర్గాదేవి ఆలయ ప్రారంభోత్సవం

**▪ ముఖ్య అతిథులుగా డాక్టర్ హనుమంతనా థ స్వామీజీ ▪ అమ్మ వారిని దర్శించుకున్న లక్ష్మీనారాయణ వీఎం పాండురంగప్ప హాలుకూరు కాంతారాజులు**



**మడకశిర, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** గుడిబండ మండలం, పంచాయతీ కేంద్రమైన ఎస్. రాయపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గా దేవి దేవాలయం ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నాటక తుమకూరు జిల్లా, కొరటగెరె తాలూకు యలే రాంపుర కుంచిటిగర మహా సంస్థాన పీఠాది పతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ హను మంతనాథ స్వామీజీ హాజరయ్యారు. అదేవిధంగా నూతన దేవాలయ ప్రారంభోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర కుంచిటి వక్కలిగర కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీ నారాయణ, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప, వై ఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతారాజు, గుడిబండ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మండల పల్లి నాగరాజు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి, మహా మంగళ హారతి, తీర్థప్రసాదంస్వీకరించారు. అనంతరం దేవాలయ కమిటీ నిర్వాహకులు వారికి శాలువా కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో అగళి మండలం, ఇనగలూరు సర్పంచ్, వైసిపి నేత దొక్కలపల్లి నటరాజు, గుడిబండ వైసిపి మండల కన్వీనర్ డిఎల్ యాంజేరగౌడ,రవి కుమార్ తదితరులు భక్తులు పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం ఎస్ రాయపురం గ్రామంలో వెలిసిన దుర్గాదేవి అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికర సమితి కన్వీనర్ వి.ఎం. పాందురంగప్ప పాల్గొన్నారు వీరితో పాటు మండల బి సి సెల్ ప్రధాన కార్య దర్శి రవి పాల్గొన్నారు వీరికి గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది



# బాలికలకు ఉచిత కంటి అద్దాల పంపిణీ



**ధర్మవరం అర్బన్,ఫిబ్రవరి 03 మనం న్యూస్ :** జాతీయ అంధత్వ నివారణ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా 20252026 విద్యా సంవత్సరానికి గాను పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలు, కంటి అద్దముల పంపిణీ కార్యక్రమం ధర్మవరం పట్టణంలో విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో ఉన్న ఎంపీఎల్ బాలికల ఉన్నత పాఠశాలలో దృష్టి లోపంతో బాధపడుతున్న 27 మంది విద్యార్థిను లను గుర్తించి, వారికి ఉచితంగా కంటి అద్దములు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలోమంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు కంటి అద్దములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజారోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ముఖ్యంగా పేద కుటుంబాల పిల్లలు, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. చిన్న వయసులోనే కంటి సమస్యలను గుర్తించి, వైద్యుల సూచనల మేరకు ఉచితంగా కళ్ల జోళ్లు అందించడం ద్వారా విద్యార్థుల చదువుపై పడే ప్రతికూల ప్రభావాన్ని నివారించవచ్చని తెలిపారు. విద్యార్థినుల దృష్టిలోపాలు తొలగితే వారు చదువులో మరింత శ్రద్ధగా ముందుకు సాగగలు గుతారని, విద్యాభివృద్ధితో పాటు ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందని హరీష్ బాబు పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యతో పాటు ఆరోగ్యాన్ని కూడా సమానంగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థినులకు అవసరమైన వైద్య సేవలు, పరికరాలు ఉచితంగా అందించడం ద్వారా వారి భవిష్యత్తును బలోపేతం చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని హరీష్ బాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కంటి ఆరోగ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, భవిష్యత్తులో మరిన్ని పాఠశాలలకు ఈ కార్యక్రమం విస్తరించనుందని తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజారోగ్య కేంద్రిత పాలన వల్లే ఇలాంటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఫలి తాలు ఇస్తున్నాయని, ఈ కార్యక్రమం విద్యార్థినులు, తల్లిదండ్రుల్లో మంచి స్పందనను పొందిందని హరీష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయ రాంప్రసాద్, ఉపాధ్యాయ బృందం, డివై డి.ఎం.హెచ్.ఓ చెన్నారెడ్డి, మెడికల్ ఆఫీసర్ ప్రియాంక, బీజేపీ నాయకులు పోతుకుంట రాజు , లక్ష్మీనారాయణ, వెంకటేష్ రెడ్డి, బోయ వేణు టీడీపీ నాయకులు కేత శ్రీనివాస్, మున్ని తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టిఐ కమిషనర్ చక్రవర్తి.. డైరెక్టర్ గాజుల ఆదెన్నను ఘనంగా సన్మానించిన ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్..





**అనంతపురం, ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** ఆర్టిఐ రాష్ట్ర చైర్మన్గా నియమితులైన జనసేన సీనియర్ నాయకులు చక్రవర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్టిఐ కమిషనర్ గాజుల ఆదెన్నను ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి, ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వ స్థాపన కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో సముచిత అవకాశాలు లభిస్తున్నందుకు పత్తి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ దుర్గాదేవిని దర్శించుకున్న మాజీ మంత్రి డాక్టర్ రఘువీరారెడ్డి



**మడకశిర, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** గుడిబండ మండలం, పంచాయతీ కేంద్రమైన ఎస్. రాయపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గాశీభాదేవి దేవాలయం ప్రారంభోత్సవానికి మంగళవారం మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, నీలకంఠాపురం దేవస్థానముల అభివృద్ధికమిటీచైర్మన్డాక్టర్ రఘువీరారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మ వారికి అయన ప్రత్యేక పూజలు జరిపించారు. మహామంగళ హారతి, తీర్థప్రసాదశీ స్వీకరించారు. గ్రామస్తులకు, యావన్మశీది భక్తులకు, ప్రజలకు అయన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డీరప్ప కుమారులు ఈరన్న కుటుంబ సభ్యులు పెద్దాయనకు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ తహసీల్దార్ శ్రీధర్ స్వామి, కాంగ్రెస్ మండల కన్వీనర్ నాగరాజు, నాయకులు తదితరులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హిందుత్వం గురించి మాట్లాడే నైతికత వైసిపికి లేదు..

▪ వైసిపి హయాంలో దేవాలయాలపై జరిగిన దాడిని ఎవరు మరువలేదు ▪ జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్..

**అనంతపురం, ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** హిందుత్వం గురించి మాట్లాడే నైతికత వైసీపీకి లేదని, వైసిపి ప్రభుత్వంలో దేవాలయాలపై జరిగిన దాడిని ఇంకా రాష్ట్ర ప్రజలు ఎవరు మరిచిపోలేదని జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డు కల్తీ జరగలేదని వైసిపి బుకాయిస్తున్నా.. ప్రజలు నమ్మేపరిస్థితుల్లోలేరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైదుమ్మెత్తిపోయాలనివైసీపీనాయకులు ఎన్ని పాట్లు పడినా..ఎలాంటిఉపయోగం లేదన్నారు. తిరుమల లడ్డుకల్తీచేసి అఖిలాం డకోటి బ్రహ్మాండ నాయకుడి భక్తులమనోభావాలనుదెబ్బతీసినవైసిపికి పుట్టగతులు లేకుండాపోతాయని విశ్వనాథ్ స్వామి అన్నారు.



# గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు..

ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప



**అనంతపురం, జనవరి 03 మనం న్యూస్ ప్రతినిధి :** గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప పేర్కొన్నారు. మంగళవారం గుత్తి మండలం ఎర్రగుడి గ్రామంలో గిరిజనులు మరియు ఉన్నత అధికారులతో ఎస్టీ కమిషన్ సభ్యులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీఓ శ్రీనివాస్, డిఎస్పీ, తహసిల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులుసమావేశంలోపాల్గొన్నారు. కార్యక్రమంలో ఎర్రగుడి గ్రామ గిరిజనులు కమిషన్ సభ్యులను ఘనంగా స్వాగతించి సత్కరించారు. అనంతరం స్థానిక గిరిజనులతో వివిధ సమస్యల మీద వినతి పత్రాలు స్వీకరించి, సమస్యల మీద ఉన్నత అధికారులతో చర్చించారు. గిరిజన సమస్యలను అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించ బోమని అధికారులకు సూచించారు. అధికారులు తమ పరిధిలోఉన్నటువంటిగిరిజన గ్రామాలలో పర్యటించి వారి సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో అధికారుల మీద శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశం అనంతరం సంత్శ్రీ సేవాలాల్మహారాజ్,జగదాంబ అమ్మ వారినిదర్శించుకునిస్థానికంగాఉన్నగిరిజన గురుకులపాఠశాల,కళాశాలనుసందర్శించి విద్యార్థులతో చర్చిస్తూ వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, బోధన బోధ నేతర సిబ్బంది, గిరిజన నాయకులు,పాల్గొన్నారు.

## మన నీరు- మన భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 13 మనంన్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన మన నీరు మన భవిష్యత్తు కార్యక్రమాన్ని సాగునీటి సంఘాల అధ్యక్షులు భారీగా తరలివచ్చి విజయవంతం చేద్దామని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పిలుపునిచ్చారు. మంగళవారం ధర్మవరం తెదేపా కార్యాలయంలో సాగునీటి సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన విజయవాడలో మన నీరు మన భవిష్యత్తు సదస్సు కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సంఘాల అధ్యక్షులు, పాలక మండల సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ లక్ష్మన్న,కార్యదర్శి భీమనేని విజయసారథి, సాగునీటి సంఘ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

– సిఐటియు నాయకులు

**అమరాపురం, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** ఈనెల 12వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాల్సిందిగా సీఐటియు నాయకులు తెలిపారు. సమ్మెను జయప్రదం చేసేం దుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ సీఐటియుఆధ్వర్యంలో మంగళవారం అమరాపురం మండలం హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రశీ డాక్టర్ భార్గవ్కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ఆశా వర్కర్స్ లు పాల్గొంటామని తెలిపేదానిలో భాగంగా మంగళవారం ఈరోజు జరిగే ఆశా డే లో మెడికల్ ఆఫీసర్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. అందులో భాగంగా హేమావతి పిఎస్ సిలో భోజన విరామం సమయంలో ప్లకార్డ్స్తో పిఎస్ ఎదుట ఆశా వర్కర్లకు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. కనీసవేతనంరూ 26వేలు ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని ఇతర మా న్యాయమైన డిమాండ్స్ తో పాటు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిననాలుగులేబర్కోడ్స్ ను రద్దు చేయాలని వారు నినాదాలు చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్కువినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు హనుమక్క, ఆశ వర్కర్స్ లు తదితరులు పాల్గొన్నారు.



# హార్ట్ ఆపరేషన్ బాధితున్ని పరామర్శించిన మంత్రి భర్త



**పెనుకొండ ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** పెనుకొండ మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన బట్టా చిన్న వెంకటరాముడు ఇటీవల హార్ట్ ఆపరేషన్ చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా, విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు వెళ్లి పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం అదే గ్రామంలోనే సవితమ్మఆధ్వర్యంలోకొనసాగుతున్నవివిధఅభివృద్ధి పనులను వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. గ్రామాభివృద్ధికి చేపడుతున్న పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ ఈశ్వర ప్రసాద్, మాజీ కన్వీనర్, సత్యసాయి జిల్లా దూదేకుల సంఘంఅధ్యక్షులుసిద్ధయ్య,సింగల్విండోఅధ్యక్షులు పోతిరెడ్డి, కురుబవాండ్లపల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్, దుద్దేబండ రామకృష్ణతో పాటు శెట్టిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగళగిరిలో టీడీపీ మండల అధ్యక్షుల శిక్షణ తరగతులు



**గార్లదిన్నె ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** టీడీపీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గార్లదిన్నె మండల పార్టీ అధ్యక్షులు బోలె పాండు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, నార్పల, యల్లనూరు, పుట్లూరు మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.



# కాసారాలు“ కథనం “పరిస్థితి ఏంటి..?

### – లైన్మెన్ ప్రశ్నించిన ట్రాన్స్కో డి.ఈ శివరాములు

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 3, మనంన్యూస్:** మనం దినపత్రికలో “కాసులు కురిపిస్తున్న కాసారాలు “ వచ్చిన కథనంపై పరిస్థితి ఏంటి..? అని పోతుల నాగపల్లి లైన్మెన్ ముషీర్ ను, డి. ఈ శివరాములు ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పలేక తెల్ల ముఖం వేసుకొని బిత్తర పోయినట్లు సమాచారం. కథనంపై లైన్మెన్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటారా? లేదా? వేచి చూడాల్సిందే. మంగళవారం ధర్మవరం పట్టణంలోని గ్రామీణ సబ్ స్టేషన్ లో డి వన్, డి టు, గ్రామీణ ట్రాన్స్కో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన డి ఈ శివరాములు మాట్లాడుతూ...ఏజెన్సీ నిర్వాహకుల ద్వారా విద్యుత్ వినియోగదారుల బిల్లులు అందజేస్తున్న... కాంట్రాక్ట్సిబ్బందివారి డిమాండ్లపై విజయవాడలో సమ్మెలో ఉన్నట్లు చెప్పారు. కావున సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వినియోగదారుల నుంచి విద్యుత్ బిల్లులు వేగవంతంగా వసూలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా విద్యుత్ బకాయిలు వసూలు చేపట్టాలన్నారు. వీటితోపాటు టేప్త్ కేసులు బకాయిలు, వ్యవసాయ రంగంలో నిలిచిపోయిన బకాయిలను వసూలు చేయాలని డి ఈ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఏడి నరసింహారెడ్డి, ఏఈలు నాగభూషణం, కొండారెడ్డి, జానకి రామయ్య, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మ్యాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత అందుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక కృషితో తంబాళహట్టికి రోడ్డు మంజూరు

### – పనులు ప్రారంభంనకు శ్రీకారం చుట్టిన పిఆర్ ఇఇ మురళి డిఇఇ వెంకటేశులు



**అమరాపురం, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** భారత అందుల క్రికెట్ జట్టు కెప్టెన్ కుమారి దీపిక ప్రతేక కృషితో తన స్వగ్రామం తంబాళహట్టికి రూ కోట్లాది నిధులు సాధించిన విషయం తెల్సిందే. అందుల క్రికెట్ పోటీలో టి 20 ప్రపంచ కప్ సాధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో భారత అందుల క్రికెట్ జట్టుతో పాటు కెప్టెన్ దీపిక లను ఘనంగా సన్మానించిన నేపథ్యంలో దీపిక తన స్వంత గ్రామమైన తంబాళహట్టికి రోడ్డు సౌకర్యం లేదని దయచేసి కొత్తగా రోడ్డు మంజూరు చేయాలని డిసిఎం పవన్ కళ్యాణ్ ను అభ్యర్థించిన తక్షణమే మంత్రి తంబాళహట్టికి రోడ్డు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ నేపథ్యంలో అమరాపురం మండలం, హేమావతి పంచాయతీ తంబాళహట్టి గ్రామానికి హేమావతి కర్నాటక బార్డర్, గుణేహల్లి నుంచి రెండు మార్గం రోడ్డు కు రూ 6-20 కోట్లు మంజూరు కావడంతో రోడ్డు నిర్మాణం పనులకు మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులు ప్రారంబానికి శ్రీకారం చుట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఇ. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, స్థానిక నాయకులు రామచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు, అవగాహనతో క్యాన్సర్‌పై విజయం సాధ్యం

### మలేరియా సబ్ యూనిట్ అధికారి

**రాయదుర్గం జనవరి 3 మనంన్యూస్ :** క్యాన్సర్ శాపం కాదని, నిర్లక్ష్యం చేస్తేనే ప్రమాదకరంగా మారుతుందని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆవుల దొట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని డి.కొండాపురం గ్రామంలో క్యాన్సర్ మరియు దోమల నియంత్రణపై అవగాహనకార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందినందున ముందస్తు గుర్తింపు, సరైన జీవనశైలి, చికిత్సల ద్వారా క్యాన్సర్‌ను జయించవచ్చన్నారు. ఈ అవగాహన కోసం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ డే నిర్వహించబడు తుందన్నారు. పొగతాగడం, పొగాకు నమలడం, మద్యపానం, అనారోగ్యకర ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు, వంశపారంపర్య కారణాలు క్యాన్సర్‌కు దారితీస్తాయన్నారు. కారణం లేకుండా బరువు తగ్గడం, తగ్గని దగ్గు, మానని గాయాలు, ముద్దలు, అసాధారణ రక్తస్రావం, దీర్ఘకాల అల సట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు.లక్షణాలు కనిపించక ముందే చేసే స్క్రీనింగ్ పరీక్షలు ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. మహిళలు పాప్ స్మియర్, బ్రెస్ట్ పరీక్షలు, పురుషులు నోటి పరీక్షలు, అవసరమైన రక్త పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇవి ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.



పొగాకు పూర్తిగా మానేయాలి, పండ్లుకూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి, రోజూ కనీసం అరగంట వ్యాయామం చేయాలి, మద్యపానానికి దూరంగా ఉండి ఆరోగ్యకర బరువును కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు రవి రాజు, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేతలకు రెండువేల కోట్లు కేంద్రం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

### – జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలూరి రుషింగప్ప డిమాండ్

**అనంతపురం. ఫిబ్రవరి 03 మనం న్యూస్ ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించక పోవడం చాలా బాధాకరమని జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర శాఖ అధ్యక్షులు నీలూరి ఋషింగప్ప పేర్కొన్నారు. చేనేతల కోసం వెంటనే రెండువేల కోట్లు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ లో కావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఇరవై నెలలు పూర్తీ కావస్తున్నా చేనేతలకు ఎన్.హెచ్.డి.సి పథకం కింద పట్టు, నూలుపై రాయితీ అందలేదన్నారు. నేతన్న నేస్తం పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదన్నారు. చేనేత కార్మికులకు పింఛన్లు వంటి ఏ ఒక్క పథకం అమలు చేసిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నూతన సహకార సంఘాలు ఏర్పాటుచేసుకోవాలనిప్రకటించడం జరిగిందన్నారు. గత ఏడాది చేనేత కార్మికులు యాభై మంది తో గ్రూపు అయ్యి షేర్ క్యాపిటల్ బ్యాంక్ లో కూడా జమ చేయడం జరిగిందన్నారు. కానీ చేనేత అధికారులు నిబంధనలు విధించి రిజిస్టర్ నెంబర్ కూడా ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.నిబంధనలుసడలించి వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్.హెచ్.డి.సి పథకం కింద పట్టు, నూలుపై రాయితీని కార్మికులకు అందించడం లేదన్నారు. ఎన్.హెచ్.డి.సి పథకం కింద నేరుగా పట్టు, నూలు రాయితీలకు బదులుగా కార్మికులకు నేతన్న నేస్తం అమలు చేస్తామని ఈ పథకంకు నిధులు మళ్లించాలని



కోరడం జరిగిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తొలగించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. చేనేత పింఛన్లుకు జీఎస్టీ లింక్ తొలగించి నిబంధనలు లేకుండా మంజూరు చేయాలని ఆయన కోరారు. అలాగే మెగా క్లస్టర్ మంజూరు చేయాలన్నారు.చేనేత కార్మికులకు మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలం కేటాయించి వర్క్ షెడ్లు మంజూరు చేయాలన్నారు.ఈ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నీలూరి ఋషింగప్ప కోరారు.

# అనంత హైవేపై ‘ఆకతాయి‘ల వీరంగం..

### చొక్కాలు విప్పి మోటార్ సైకిల్ లో ట్రిపుల్ రైడింగ్! అదుపులోకి తీసుకున్న పోలీసులు



**అనంతపురం ఫిబ్రవరి 03 మనం న్యూస్ ప్రతినిధి:** జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా, చొక్కలు విప్పి బైక్ నడుపుతూ హల్‌చల్ చేసిన మైనర్ల వ్యవహారం మంగళవారం అనంతపురంలో కలకలం రేపింది.‘పోలీసులు మమ్మల్ని ఏమీ చేయలేరు‘ అంటూ విర్రవీగిన ఆ యువకులకు పోలీసులు తమదైన శైలిలో బుద్ధి చెప్పారు. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జాతీయ రహదారిపై కొందరు యువకులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఒకే బైక్‌పై ముగ్గురు యువకులు ట్రిపుల్ రైడింగ్ వెళ్తుండడమే కాకుండా, ఓ వ్యక్తి చొక్కా విప్పి అర్ధనగ్నంగా విన్యాసాలు చేస్తూ వాహనదారులను భయాందోళనకు గురిచేశారు.అడ్డుకున్న వారిపై అహంకారపు మాటలు మాట్లాడారు.వీరి ప్రవర్తనను గమనించిన మరో వాహనదారుడు ఇదేమిటని ప్రశ్నించగా అతడిని దుర్భాషలాడారు. ‘పోలీసులు మమ్మల్ని ఏమీచేయలేరు‘అంటూఅహంకారపూరిత వ్యాఖ్యలు చేశారు. తాము మైనర్లమని, చట్టం తమను ఏమీ చేయదనే ధీమా వారి మాటల్లో స్పష్టంగా కనిపించింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వైరల్ వీడియోఆధారంగాస్పందించినపోలీసులు, సాంకేతిక పరిజ్ఞానంతో బైక్ నంబర్‌ను గుర్తిం చారు. వెంటనే గాలింపుచర్యలుచేపట్టి ఆ ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు మైనర్లుగా తేలారు.అనంతరం పోలీసులు మైనర్లకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ట్రాఫిక్‌నిబంధనలు ఉల్లంఘించినందుకు,ర్యాష్‌డ్రైవింగ్‌చేసినందుకుభారీ జరిమానా విధించారు. వాహనం ఎవరి పేరు మీద ఉందో వారిపైకూడాచర్యలుతీసుకునేందుకు సిద్ధమయ్యారు.ఈసందర్భంగాజిల్లా పోలీసులు ప్రజలకు, ముఖ్యంగాపిల్లల తల్లిదండ్రులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకవేళ రోడ్డు ప్రమాదాలు జరిగితే వాహన యజమానులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## జేఎన్టీయూఏ వీసీ ఆచార్య సుదర్శన్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన ఎండి నాగభూషణం..



**అనంతపురం ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు జన్మదినసందర్భంగాయూనివర్సిటీలోనిపలువురు ఉద్యోగులు భారీగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎండీ నాగభూషణం, ఎన్టీఎస్ఏ మాజీఅధ్యక్షులు, ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ జాతీయ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. వైస్ ఛాన్సెలర్ పదవి చేపట్టి, అనతి కాలములో ఉద్యోగులకి టీచింగ్, నాన్ టీచింగ్ రిటైర్ ఉద్యగులు, పెన్షనర్లకు సకాల ములో డి ఎ, అరియర్స్, టీచింగ్ వాళ్ళకి సీనియర్ ప్రొఫెసర్లకు ప్రమోషన్లు, నాన్ టీచింగ్ వాళ్ళకి ప్రమోషన్లు విద్యార్థులకి నాణ్యమైన విద్యను అం దిస్తూ.. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జేఎన్టీయూఏ అన్ని రకాల అభివృద్ధి పథం లో నడిపిస్తున్న విజనరీ లెజెండ్ ఆచార్య సుదర్శన్ రావు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ప్రొఫెసర్లు నాన్ టీచింగ్ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పెన్షనర్లు, శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్..




**అనంతపురం ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** 2100కు పైగా హాజరైన ప్రభావవం తమైన శ్రోతలను, మూడు నగరాల్లో ఆకట్టుకున్న బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ 2025, డిజైనర్లు, సెలబ్రిటీలు, సాంస్కృతిక టేస్ట్‌కర్లు, ఫ్యాషన్ లీడర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు ఇంకా మీడియాలల సమ్మేళనాన్ని జాగ్రత్తగా కూర్చి ఆతిథ్యం వహించింది. తద్వారా స్థాయిని సాంస్కృతిక గమ్యానికి మించిన ఉన్నత స్థానానికిపటిష్టపరుచుకుంది.టూర్ పరిసమాప్తమైన తరుణంలో, అద్భుతమైన షోకేసులకు నిర్వహించింది. మార్గదర్శకత్వం కోసం ఫ్యాషన్ ఎదురుచూస్తూ కూర్చోలేదన్న స్పష్టమైన ఉద్దేశ్యాన్ని ఇది స్థాపించింది. ఫ్యాషన్లో దిశనునిర్దేశిస్తూ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్లో ఇది ముందుకు కదులుతుంది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**గార్లదిన్నె ఫిబ్రవరి 2 మనంన్యూస్ :** పేద, బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సి.యం.ఆర్.ఎఫ్.) కింద రూ.13,02,341 విలువైన చెక్కులను అందజేశారు. వివిధ అనారోగ్యాలు, ప్రమాదాలు, ఆపద పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ఎవరూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సలకు దూరం కావాల్సిన పరిస్థితి రాకూడదన్నదే ముఖ్యమంత్రి ఆశయమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేర్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.పేదల కష్టసుఖాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందనడానికి సి.యం.ఆర్.ఎఫ్. సహాయం నిదర్శనమని, భవిష్యత్తులో కూడా నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మర్తాడు మాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజుస్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఉత్తర్వులు జారీచేసిన కూటమి ప్రభుత్వం
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.105 కోట్లు మంజూరు
- ఈ నిధులతో బీసీ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధి
- బీసీ బిడ్డలకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్యే లక్ష్యం
- నేడు సీఎం చంద్రబాబుతో బీసీ సంక్షేమ శాఖపై సమీక్ష

**పెనుకొండ ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్య అందించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరు చేశామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. రాజధాని అమరావతి రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మరికొద్ది రోజుల్లో 2026-27 బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టబోతున్న పథకాలు, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధులు రాబట్టడంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, 2025-26కు సంబంధించి రూ.20 కోట్ల మేర సాస్కి నిధులు కూటమి ప్రభుత్వం మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేసిందన్నారు. ఈ నిధులను రాష్ట్రంలో 238 హాస్టళ్లలో మరమ్మతులకు వినియోగించనున్నట్లు తెలిపారు. రెండు నెలల కిందట రూ.60 కోట్ల సాస్కి నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలోనూ రూ.25 కోట్లను హాస్టళ్ల మరమ్మతుల కోసం విడుదల చేశామని, ఇలా ఏడాదిలో రూ.105 కోట్లను హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి వెచ్చించామన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ రుచికరంగా అందించాలనే ఉద్దేశంతో ఇటీవల కుక్ లు, కమాటీలను నియమించామన్నారు. సన్న బియ్యంతో బీసీ బిడ్డలకు రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు. బీసీ విద్యార్థులకు ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు.

నేడు సీఎం చంద్రబాబుతో సమీక్షా సమావేశం : రాబోయే బడ్జెట్ నేపథ్యంలో సీఎం చంద్రబాబుతో బీసీ సంక్షేమ శాఖ పరిధిలో పథకాల అమలు, అభివృద్ధి పనులపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో బీసీల అభ్యున్నతికి అవసరమైన నిధులు రాబట్టడానికి కృషి చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో నెల రోజుల సమయం ఉందని, ఈ ఏడాది నిధుల విడుదల విషయమై సీఎం చంద్రబాబుకు వివరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బీసీ సంక్షేమానికి అమలు చేసిన పథకాలను, బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేయడం హేయం...

– మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం దౌర్జన్యాలను ప్రతిఘటిస్తాం – బీసీవై పార్టీ రాష్ట్ర విద్యార్థి కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్

**అనంతపురం, ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** తిరుపతి లో మోహన్ బాబు యూనివర్సిటీలో అవినీతిపైన కలెక్టరేట్ దగ్గర విద్యార్థి సంఘం నాయకులునిరసన వ్యక్తం చేస్తుండగా దౌర్జన్యంగా విద్యార్థి సంఘం నాయకులను మోహన్ బాబు అనుచరులు కిడ్నాప్ చేయడం హేయమైన చర్య అని బీసీవై పార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ సురేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యాశాఖలోచాలాఅవినీతి జరుగు



తున్న పట్టించుకోని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లోకేష్ మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతిపై వెంటనే ప్రత్యేక కమిటీతో విచారణ జరిపించి, ఎవరైతే విద్యార్థులు, సంఘం నాయకులు కిడ్నాప్ గురైన వారిని వెంటనే సంరక్షించి మోహన్ బాబు యాజమాన్యంపై కేసు నమోదు చేసి వారి గుర్తింపును రద్దు చేయాలని బి సి వై పార్టీ రాష్ట్ర విద్యార్థి కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ డిమాండ్ చేసారు. ఇలాంటి దౌర్జన్యాలకు దుశ్చర్యలకు విద్యార్థి సంఘాల నేతలు భయపడేదిలేదని, ఇలాంటివి పునరావృతమైతే ప్రతిఘటన తప్పదని సురేష్ యాదవ్ హెచ్చరించారు.

# దైవ చింతనతోనే మనిషి ప్రశాంతతకు ముక్తి మార్గం

- శ్రీ దుర్గాదేవి నూతన ఆలయం నిర్మించడం గొప్పతనం
- కుంచిటిగర మహాసంస్థానశీ పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ అనుమంతనాథస్వామి



**మడకశిర, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** దైవ చింతనతోనే మనిషి జీవితంలో ప్రశాంతతకు ముక్తి మార్గమని తుమకూరు జిల్లా, కొరటగెరె తాలూకు, యలే రాంపుర కుంచిటి గర సంస్థాన పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ హనుమంతనాథ స్వామి తెలిపారు.మడకశిర నియోజకవర్గం పరిధిలోని ఎస్. రాయపురం గ్రామంలో గ్రామస్తుల ఐఖ్యతతో కొత్తగా నిర్మించిన శ్రీ దుర్గాదేవి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు, భక్తులు, మహిళలు కలసి స్వామిని కుంభ కళాశాలతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ చేసారు. అనంతరం దేవాలయం ప్రారంభోత్సవ వేదికపై స్వామి ఆశీనులై మాజీ మంత్రి నరసేగౌడ,స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న రాష్ట్ర కుంచిటివక్కలిగకార్పొరేషన్‌చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ, రాష్ట్ర వక్కలిగర సాధికారత కన్వీనర్ వివి పాండురంగప్ప,కుంచిటిగర సంఘం మాజీ గౌరవఅధ్యక్షులు,వైసిపిరాష్ట్రబిసి సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతారాజు, తదితరులు గ్రామ పెద్దలు కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామీజీ





మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో దైవ చింతనలో పాల్గొనడం ద్వారా గ్రామాల్లో శాంతి, ప్రశాంతత,సోదర భావం పెంపొందించుకోవడం తదితర స్నిబిధాలుగా అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందన్నారు.ఉదయం, సాయంత్రం గ్రామాల్లో దేవాలయాలలో గంటల శబ్దానికి దుష్ట శక్తులు గ్రామాల్లోకి దరిచేరవన్నారు. అందుకే ప్రతి గ్రామాల్లో కూడా దేవాలయాల నిర్మాణాలను విరివిగా నిర్మించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆధ్యాత్మిక పట్ల స్వామి ఇచ్చిన మంచి సందేశం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.అనంతరందేవాలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు కలసి స్వామీజీని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ముఖ్యఅతిథు లను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, అన్నిపార్టీలనాయకులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ స్తులు, భారీ ఎత్తున భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# మోహన్ బాబు యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి



**అనంతపురం ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసిన తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి బౌన్సర్లను అరెస్టు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంత పురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వి వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతి యుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ జిల్లా నాయకులు వినో దులనుమోహన్‌బాబుయూనివర్సిటీ సంబంధించిన బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. తక్షణమే బౌన్సర్ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజుల దోపిడీ ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో 26 కోట్ల రూపాయలు అధికంగా వసూలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషన్ సిస్టం చేస్తూ వసూలు చేసిన డబ్బులు విద్యార్థులకు తిరిగి వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు డబ్బులువెనక్కి ఇవ్వకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 16 లక్షల రూపాయలు ఈ మధ్యకాలం లోనే యూనివర్సిటీకి జరిమానా విధించింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిమానా విధించి నప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యుల తీరు మారకపోవడంతో ఈరోజు తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యులు వసూలు చేస్తున్న అక్రమ ఫీజులు అరికట్టాలని ధర్నా చేస్తున్న నాయకులను వారి దీవచక్ర వాహనం పడదోసి వాళ్లను కొట్టి కారులో బలవంతంగా ఎక్కించుకొని కిడ్నాప్ చేయడం దారుణం అన్నారు మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు దురాగాతలను ఖండించారు. విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు ఏమాత్రం ప్రాణహాని జరిగిన అందుకు మోహన్ బాబే పూర్తిగా బాధ్యత వహించాలనిహెచ్చరించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంత జరుగుతున్న ఏమాత్రం పట్టించుకోలేదు ప్రతిపక్షం లో ఉన్న సందర్భంలో మోహన్ బాబు యూని వర్సిటీ చేస్తున్న అక్రమాల పైన విద్యార్థి సంఘాలు ఫిర్యాదుచేసినప్పటికీఅధికారంలోకివచ్చి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అటువైపు కన్నెత్తి చూడకుండా రాష్ట్రంలో రెడ్ బుక్కు వెంటపెట్టుకొని తిరుగుతున్నట్లు ఉందన్నారు ప్రైవేట్‌యూనివర్సిటీ లో పాలుఅక్రమాలను ఏమా త్రం పట్టించుకో వడంలేదని తెలిపారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ సంఘటన పైన తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకుల పైన దాడులు చేసి కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీయాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదుచేయాలనిరాష్ట్ర హోంశాఖ మంత్రి అనితని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తిరుపతి మోహన్ బాబు యూని వర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాలనాయకులుచందు మంజు ఉమా మహేష్ గిరి భీమేష్ శివ వంశీ భూషణ్ సమీర్ సాయి రాకేష్ హరీషు చరణ పులి కార్తికేయ తేజ బబ్లీ లోకేష్ సుశ్రీత్ బాబ్జాన్ ప్రశాంత్ కార్తీక్ యశ్వంత్ శివ సాయి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

- యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాల నాయకుల పైన దాడుల?
- మోహన్ బాబు యూనివర్సిటీ అక్రమంగా ఫీజుల దోపిడీ చేస్తుందని ఫైన్ వేసిన ప్రభుత్వం
- విద్యార్థి సంఘం నేతలను కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

# 'మై భారత్ బడ్జెట్ క్వెస్ట్' క్విజ్ పోస్టర్ ఆవిష్కరణ



**అనంతపురం ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ క్విజ్ 2026 గోడపత్రాలను గౌరవనీయులైన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ఏ. కోరి, మై భారత ప్రతినిధి బిసాటి భరత్, రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. పతికి రమేష్ నారాయణ ఆవిష్కరిం చారు.యువతలోఆర్థికఅవగాహనను పెంపొంది ంచి, వికసిత భారత్ లక్ష్య సాధనలో వారి సృజనాత్మక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిం చాలనే ఉద్దేశంతో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించబడు తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం యువతకు దేశ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అరుదైన అవకాశం అని ఆయన అన్నారు. మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ క్విజ్ 2026 ద్వారా యువతకు యూనియన్ బడ్జెట్ 202627 పై లోతైన అవగాహన కల్పించడంతో పాటు, గౌరవనీయులైన భారత ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యక్షంగా పరస్పర చర్యకు అపూర్వ అవకాశం లభిస్తుందని ఆయన తెలియ జేశారు. కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిడా.మంసుఖ్ఓమాండవియా మార్గదర్శ కత్వంలో మై భారత్ ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. మై భారత్ ప్రతినిధి బిసాటి భరత్ మాట్లాడుతూ, 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఫిబ్రవరి 3 నుండి 17, 2026 వరకు మై భారత్ పోర్టల్ ద్వారా ఈ క్విజ్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ క్విజ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువతకు వికసిత భారత్ బడ్జెట్ 2026లోని ఎనిమిది ప్రధానఅంశాలపై వ్యాసాలు సమర్పించే అవకాశం లభిస్తుంది. అత్యుత్తమ ఆలోచనలు, వినూత్న ప్రతిపాదనలుఅందించినయువతకు గౌరవనీ యులైన ప్రధానితో సంభాషించే అవకాశం దక్కు తుందనిపేర్కొన్నారు.ఈసువర్ణావకాశాన్ని విద్యా ర్థులు,యువతసద్వినియోగంచేసుకోవాలని ప్రొఫె సర్ ఎస్.ఏ.కోరిపిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మం లోరాష్ట్రపతిఅవార్డు గ్రహీత కురుబ జయ మారుతి, సి.యూ.ఎ.పి అధ్యాపకురాలు డా. ఓ. ప్రణతి, ఏక్ పేడ్ మా కె నామ్ అంబాసడర్ ఎస్. నవాని, మైభారతవాలంటీర్ధోనీ,జోహా పాల్గొన్నారు.

# ఐసిడిసి అంగన్వాడీలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని కోరుతూ నిరసన

– రోడ్డెక్కిన అంగన్వాడీలు



**మడకశిర, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** ఐసిడిఎస్ అంగన్వాడీలకు నిధులు తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల నిరసనగ, అదేవిదంగా నిధులను పెంచాలని కోరుతూ మంగళ వారం మడకశిర ఐ సిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కార్యాకర్తలు రోడ్డెక్కారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసే సిబ్బందికి రాష్ట్ర బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించడంతోపాటు జీతాలు పెంచాలని కోరుతూ సిఐటి యు ఆధ్వర్యంలో అంగనవాడి కార్యకర్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఇప్పటివరకు అనేకసార్లు జీతాలు పెంచాలని ఆందోళన చేసిన ప్రభుత్వాల నుంచి స్పందనలేదని వారు వాపోయారు. మిగతా ఉద్యోగులకు సమానంగా నిధులు నిర్వర్తిస్తున్న కూడా జీతాలు మాత్రం పెరగడం లేదని ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్ర మాన్ని ఉధృతం చేస్తామని అంగన్వాడీల కార్యకర్తల సంఘం నాయకురాళ్లు శ్రీదేవి, ఉషారాణి, తదితరులు తెలిపారు.మడకశిర నియోజక వర్గంలోని 5మండలాల్లో కూడా బడ్జెట్ కు వ్యతిరేఖంగా నిరసన చేపట్టి బడ్జెట్ కాపీలను దగ్ధం చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీలు ఉసురు తగిలితే మాత్రం తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని సిఐటి యు నాయకులు హెచ్చరించారు.

# 'హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్' దృష్టికి భూ వివాదం




**అనంతపురం ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లె మండలం రామాపురం గ్రామం నుండి కృష్ణమ నాయుడు దంపతులు తమ భూమి సమస్య అన్నదమ్ముల భాగ పరిష్కరణ గత 30 సంవత్సరముల నుండి జరగడం లేదని, ఎన్నోసార్లు ఎంఆర్ఓ చుట్టూ తిరిగినా కూడా ఫలితం లేదని అన్నదమ్ములు ఒకరిలో ఒకరు లేక ఇబ్బందులు పడుతున్నామని మంగళ వారం హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ సంస్థకు తెలియజేశారు. కృష్ణమ నాయుడు సుగుణ దంపతుల నుండి ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి, స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ భూమా నాగ రాగిణి, స్టేట్ కన్వీనర్ గుత్తా భాస్కర్ నాయుడు, డిస్ట్రిక్ వైస్ ప్రెసిడెంట్ అనురాధ మరియు శ్రీకాంత్ కంప్లైంట్ ను తీసుకోవడం జరిగింది.

# ఆస్తి తగాదాతో తరిమెలలో తల్లి, కొడుకు దారుణ హత్య



**అనంతపురం ఫిబ్రవరి 03 మనంన్యూస్ ప్రతినిధి:** ఆస్తి తగాదాతో తల్లి, కొడుకును హత్య చేసిన దారుణ సంఘటన మంగళ వారం సింగనమల మండలం తరి మెల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నల్లప్పకు ఇద్దరు భార్యలు, నల్లప్పచనిపోవడంతోరెండు కుటుం బాల మధ్య ఆస్తి తాగాదాలు నెలకొన్నాయి. నల్లప్ప రెండవ భార్య యల్లమ్మ (38) గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తగా పని చేస్తోంది. మంగళవారం ఆమెతోపాటుఆమెకుమారుడుచిన్న (22)ను హత్య చేసారు.ఆస్తి తగాదాలతోనే ఈహత్యలుజరిగాయని గ్రామస్థులు పోలీసులకు తెలిపారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవాలను పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# ఎస్ రాయపురంలో శ్రీ దుర్గాదేవి దర్శనం

రాష్ట్ర కుంచిటివక్కళిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ నళిని రంగేగౌడ్

**మడకశిర, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** గుడిబండ మండలం, ఎస్. రాయ పురంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గాదేవి దేవాలయంను మంగళవారం ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీమతి డాక్టర్ నళిని రంగేగౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. దేవాలయం కమిటి ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి మాజీ మంత్రి నరసేగౌడ్ సతీమణి నళిని తల్లీ నాగరత్నమ్మ పుట్టినిల్లు అయిన ఎస్. రాయపురంలో శ్రీ దుర్గామాత నూతన దేవాలయశీ ప్రారంభోత్సవం లో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఆమె నళిని తెలిపారు. గ్రామ యావన్మందీ ప్రజలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు, శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుంచిటి వక్కలిగా అనుబంధ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి. రంగేగౌడ్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మమ్మ మర్రిమాను ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**– జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కందికుంట**
**– అధికారులందరు సమన్వయంతో ముందుకెళ్లాలి**

**కదిరిరూరల్, ఫ్రిబ్రవరి 03(మనం న్యూస్):** తిమమ్మ మర్రిమాను ఉత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ:–ప్రతి సంవత్సరం కూడా తిమ్మమ్మ మర్రిమాను ప్రాంతంలో మహాశివరాత్రి ఉత్సవాలు జరిగేటటువంటి కార్యక్రమం అందరికీ తెలిసిందే. ఈ ప్రాంతంలో ఉండే వాళ్ళకి కావచ్చు, అధికారులకు కావచ్చు అందరికి కూడా సుపరిచితము.

ఈసారి ఒక ప్రత్యేకమైన పరిస్థితుల్లో తిమ్మమ్మ మర్రిమాను మహా శివరాత్రి ఉత్సవాలు జరపాలని ఒక ఆలోచనతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాము. ఈరోజు నా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే గతంలో అనాగరైజె సెక్టార్ ఉండేటటువంటి టూరిజాన్ని మొన్నటి రోజున సత్యసాయి జయంతి ఉత్సవాలకు పుట్టపర్తికి విచ్చేసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తిమ్మమ్మ మర్రిమాన్ని చాలా ఫోకస్ గా ఉండి బాగా చేయండి అని ఒక ఆలోచన తెలియచెప్పినారు .ఈరోజు ప్రభుత్వ సహకారం ఉండకపోవచ్చు ముందుకు మేమే వచ్చేసి చేయాలని ఒక ఆలోచనకు వచ్చాం , కాకపోతే ఇక్కడికి రెండుసార్లు సందర్శించడం జరిగింది.

సందర్శిస్తే మాకు వస్తున్నటువంటి ముఖ్యమైన సమస్య ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మొదటిగా ఒక రోడ్డు మంజూరు అయితే వాటిలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి అది డి ఎఫ్ ఓ సహృదయంతో అర్థం చేసుకొని కొద్ది వరకు పరిష్కారానికి సహాయం చేయల సహకరించాలని కోరారు. అంతేకాకుండా ఇంకా చెట్టు లోపల ఫినిషింగ్ వేసినటువంటి ఏరియాలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కంట్రోల్ లోనే ఉంది. లోపల కనీసము మనము ఒక సీసీ రోడ్డు వేసుకోవడానికి నడవడానికి పార్టీ కూడా వేసుకోనటువంటి పరిస్థితి. ఇవన్నీ కూడా జిల్లా కలెక్టర్ తో కూడా సంప్రదించి ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది కానీ తెలియజేశాను. ఈ ఉత్సవాల రూపకల్పన గతంలో మూడు రోజులు చేసేవారు గతంలో నిర్వహించే ఏర్పాట్లను కాకుండా ఒక భిన్నమైన రీతిలో అందరికీ ఆకర్షించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఈ ఉత్సవాలకు సుమారు లక్ష మందికి పైగా వచ్చే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ , డిస్టిక్ అటవీ శాఖ అధికారి, కదిరి మున్సిపల్ కమిషనర్, రేంజ్ ఆఫీసర్, డి ఎల్ డి ఓ, తిమ్మమ్మ మర్రిమాను ట్రస్టు సభ్యులు, సర్పంచ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు,నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.




# రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం మీడియా కో ఆర్డినేటర్ గా సద్దా శివ నియామకం...

– ప్రకటించిన రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్ గుత్తి త్యాగరాజు



**గోరంట్ల, ఫిబ్రవరి 03 మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం ( ఏపీ డి ఏ ఎస్ ఎస్ ) మీడియా కోఆర్డినేటర్గా గోరంట్ల కు చెందిన సద్దా శివ ను నియామిస్తూ కన్వీనర్ గుత్తి త్యాగరాజు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. దేవాంగ సమాజంలో సార్థక చర్చకు దారి తీస్తుందని,సీనియర్ జర్నలిస్ట్గా అనుభవం, బాధ్యత, విలువల పట్ల నిబద్ధత కలిగిన సద్దా శివ సేవలు దేవాంగ సమాజానికి అత్యంత అవసరమని కన్వీనర్ గుత్తి త్యాగరాజు స్పష్టం చేశారు.నేటి కాలంలో మీడియా పాత్ర... కేవలం వార్తల ప్రచారం వరకే పరిమితం కాకుండా---సమాజాన్ని చైతన్యపరచడం, సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, బాధ్యతాయుతమైన ఆలోచనలకు దారితీయడం వరకూ విస్తరించింది. ఈ నేపథ్యంలో, విలువలతో కూడిన సమాచారాన్ని సమాజానికి చేరవేసే జర్నలిజం అవసరం మరింత పెరిగింది. సద్దా శివ తన జర్నలిస్ట్ ప్రయాణంలో ఇదే మార్గాన్ని అనుసరిస్తూ, నిజనిష్ఠ, సమతుల్యత, ప్రజాపక్ష దృక్పథంతో విశ్వసనీయతను సంపాదించారు.దేవాంగ సమాజానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను సమగ్రంగా ప్రతిబింబిస్తూ---అవగాహన పెంపొందించే సమాచారాన్ని అందించడం, యువతలో బాధ్యతాయుత ఆలోచనలను నాటడం, సమసమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయడం---ఇవి ( ఏపీ డి ఏ ఎస్ ఎస్)మీడియా విభాగం ముందున్న ప్రధాన కర్తవ్యాలు. ఈ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించే సామర్థ్యం సద్దా శివకు ఉందన్నది సందేహాతీతం.మీడియా ఒక వేదిక మాత్రమే కాదు---దిశ చూపే దీపం. ఆ దీపం వెలుగు విలువలతో నిండినప్పుడే సమాజం ముందుకు సాగుతుంది. ఏపీ డి ఏ ఎస్ ఎస్ మీడియా కోఆర్డినేటర్గా సద్దా శివ నియామకం ద్వారా దేవాంగ సమాజానికి అదే వెలుగు మరింత స్పష్టంగా ప్రసరించనుంది. సమాజ హితం, సమసమాజ శ్రేయస్సే లక్ష్యంగా సాగే ఈ ప్రయాణం సార్థక ఫలితాలను ఇస్తుందనే నమ్మకం ఉందన్న ఆశాభావం ను గుత్తి త్యాగరాజు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సద్దా శివ మాట్లాడుతూ నాపై నమ్మకం నుంచి నాకు రాష్ట్ర అభ్యుదయ దేవాంగ సేవ సంఘం మీడియా కోఆర్డినేటర్ గా నియమించిన సంఘం అధ్యక్ష కార్యదర్శులకు కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అదేవిధంగా నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని కచ్చితంగా దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కోసం నిరంతరం పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం మీడియా కో ఆర్డినేటర్ గా సద్దా శివ నియామకం పట్ల తోటి మీడియా మిత్రులు ఏపీ డి ఏ ఎస్ ఎస్ మీడియా కోఆర్డినేటర్ కు సద్దాశివకు అభినందనలు తెలిపారు.

# తిరుమల లడ్డు వివాదం: చంద్రబాబు, పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలి

## వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో పూజలు.

**గుత్తి / ఫిబ్రవరి 03 ( మనం న్యూస్):** తిరుమల లడ్డు స్వచ్ఛమైనదని అన్ని దర్యాప్తు సంస్థలు స్పష్టంగా నివేదికలు ఇచ్చిన నేపథ్యంలో, లడ్డు పై అవాస్తవ ఆరోపణలు చేసిన చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ హిందువులకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో కొత్తపేట వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అత్యంత పవిత్రమైన తిరుమల లడ్డు పై నిరాధార ఆరోపణలు చేసి ప్రపంచ ఆధ్యాత్మిక రాజధాని అయిన తిరుమల క్షేత్ర ప్రతిష్ఠను మసకబార్చే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లడ్డు తయారీలో ఎటువంటి కొవ్వు కలపలేదని అన్ని దర్యాప్తు సంస్థలు తేల్చినప్పటికీ, రాజకీయ స్వార్థంతో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి ఆరోపణలు చేసిన వారిపై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైఎస్సార్సీపీ హయాంలో అనేక దేవాలయాల నిర్మాణం జరిగిందని, విశాఖపట్నం, జమ్మూ--కాశ్మీర్ వంటి ప్రాంతాల్లో కూడా దేవాలయాలు నిర్మించి హిందూ మత ప్రచారానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అయితే టీడీపీ మరియు దాని అనుబంధ పార్టీలు హిందూ మతాన్ని చులకనగా చూస్తూ, తిరుమల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నాయని ఆరోపించారు.ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకుని చంద్రబాబు, పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పును ఒప్పుకోకపోతే వేంకటేశ్వర స్వామే తగిన శిక్ష విధిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం మండల అధ్యక్షుడు మధుబాబు, నాయకులు రామ రంగారెడ్డి, ఓబులప్ప, సుభాష్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, రామాంజులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకోండి

**– అగలి ఏఓ నాగరాజు**

**అగలి, ఫిబ్రవరి 03,మనంన్యూస్:** ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఫార్మర్ రిజిస్టర్ లో మండలంలోని రైతులు తమ వివరను నమోదు చేసుకోవాల్సిందిగా అగలి మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని హల్లికేర, గొల్లహట్టి గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రీ జీవన ఎరువులు, యూరియా వాడకం, ఈ పంట నమోదు, ఏపీ ఎయిమ్స్,పాడిపంటలు గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిరర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో దాదాపు పదివేల మంది రైతులు ఉంటే ఇప్పటిదాకా ఐదు వేల మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే పిఎం కిసాన్ లబ్ధి పొందుతూ ఇంకా ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు 1100 మంది ఉన్నారన్నారు. వారందరూ కూడా అర్హత ఉన్నట్లయితే వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పెండింగ్ ఉన్న రైతుల వివరాలు రైతు సేవా కేంద్రం దగ్గర అందుబాటులో ఉన్నాయన్నారు. మిగతా భూమి ఉన్న ప్రతి రైతు కూడా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి వాళ్ళ పట్టాదారు పాసుపుస్తకం, 1 బి ,ఆధార్ కార్డు, మరియు ఆధార్ కార్డు కి లింక్ అయిన ఫోన్ నెంబర్ ఉండే ఫోన్ తీసుకొని వెళ్లి ఆధార్ ఓటిపి లేదా బయోమెట్రిక్ ద్వారా కానీ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్నట్లయితే రైతుకు 11 సంఖ్యలు ఉన్నటువంటి విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుందన్నారు. ఇది రాబోయే రోజులలో పిఎం కిసాన్ – అన్నదాత





సుఖీభవ పడాలన్నా మరియు రైతులకు సంబంధించినటువంటి ఎరువులు,విత్తనాలు, పంట నమోదు, యంత్ర పరికరాలు బ్యాంకు ఋణాలు, మరియు అన్ని రకాల రైతుల ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే ఇది కచ్చితంగా ఉండాలన్నారు. కాబట్టి పెండింగ్ ఉన్న రైతులందరూ కూడా త్వరగా నమోదు చేసుకోవాల్సిందిగా, అలాగే ఇప్పటిదాకా మండలంలో 60 శాతం ఈ పంట నమోదు అయిందని, మిగతా రైతులు కూడా పంట నమోదు చేసుకోవాలన్నారు.ఏపీ ఎయిమ్స్ యాప్, పాడిపంటలు మాసపత్రిక, పాడిపంటలు యూట్యూబ్ ఛానల్ యొక్క ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. రాగి పొలాలను రైతులతో కలిసి సందర్శించి జీవన ఎరువులు అయినటువంటి ద్రవరూప ఫాస్ఫరస్, ద్రవరూప పొటాష్ ఎరువులు వాడడం ద్వారా భూమిలో ఉన్నటువంటి సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది భూమిలో మొక్కకు ఉపయోగపడనటువంటి ఫాస్ఫరస్, పొటాష్ దీంతో పాటు మిగతా ఎరువులు కూడా మొక్కకు పుష్కలంగా లభించి మొక్క ఎదుగుదలకు బాగా ఉపయోగపడతాయని వీటిని పశు వుల పేడ లో కలిపి నీడలో పెట్టేసి తర్వాత పొలంలో చల్లినట్లయితే మంచి ఫలితం ఉంటుందని రైతు సోదరులందరూ కూడా యూరియా మరియు మిగతా ఎరువుల వాడకాన్ని తగ్గించి అవసరమైన వరకు మాత్రమే వాడుతూ జీవన ఎరువులు ఘన, ద్రవ జీవమృతాలు ఉపయోగించి పెట్టుబడిని తగ్గించుకుని,అధిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు,రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధిహామీ పథకాన్ని ఎదావిధిగా కొనసాగించాలి 9న ఏపివో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం

**కదిరి,ఫ్రిబ్రవరి 03(మనం న్యూస్)::**-గ్రామీణ ఉపాధి పథకం యధావిధిగా కొనసాగించాలని ప్రచార కార్యక్రమం చేపట్టిన 9తేదీ కదిరి ఏపీవో ఆఫీస్ ముందర ధర్నా కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ మరవతాండాలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి కూలీలతో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి కూలీల ప్రధాన డిమాండ్లను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప మాట్లాడుతూ ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకంయధావిధిగా కొనసాగించాలిగ్రామీణ ఉపాధి పథకంలో 200 రోజులు పని కల్పించాలి,రోజువారి కూలీని రూ800కి పెంచాలి, కూలీలకచట్టబద్ధంగా కల్పించాల్సిన హక్కులు పూర్తిగా అమలు చేయాలి,గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎలాంటి కోతలు లేకుండా యధావిధిగా కొనసాగించాలి అని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 9వ తేదీన కదిరి ఏపీఓ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు గ్రామీణ ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉప ప్రధాన కార్యదర్శి గుడాల రమణ, చంద్ర ఇందరమ్మ, రాజు , ఉపాధి మేట్‌లు తిరుపాల్ నాయక్, మరియు గ్రామీణ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మాసినేని సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా 10వ తరగతి వీడ్కోలు వేడుకలు

**గుత్తి ఫిబ్రవరి 03 ( మనం న్యూస్)** మాసినేని సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, వినోద కార్యక్రమాల్లో పాల్గొని తమ సీనియర్లకు ప్రేమాభిమానాలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందిస్తూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించాలని ప్రోత్సహించారు.

పాఠశాల సంప్రదాయాలు, క్రమశిక్షణను ప్రతిబింబించేలా ఈ వీడ్కోలు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు మాసినేని అమరేంద్ర, మాసినేని స్వాతి, ప్రధానోపాధ్యాయుడు కల్యాణం శంకర్, స్కూల్ ఇన్‌ఛార్జీలు జొన్న పవన్, చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ వీడ్కోలు వేడుకలు 10వ తరగతి విద్యార్థుల హృదయాల్లో మధుర జ్ఞాపకాలుగా నిలిచి, వారి భవిష్యత్ ప్రయాణానికి ప్రేరణగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 03.:** హిందూపురం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు చేసి మంగళవారం కంటి అద్దముల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ హాజరయ్యారు.మున్సిపల్ చైర్ పర్సన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ 629 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా అందులో 72 మందికి కంటిచూపు సమస్యలతో బాధపడుతున్నారని వారందరికీ ఉచితంగా కంటీ అద్దములు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగమణి, ఆఫ్తాలిమిక్ ఆఫీసర్ వెంకటసుబ్బారావు, స్టాఫ్ నర్స్ పద్మజ, పాఠశాల ఉపాధ్యాయునీయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అపిలేపల్లిలో ముగిసిన అంజన్న బ్రహ్మోత్సవాలు..

**ఘనంగా గావు కార్యక్రమం. -ప్రజలను విశేషంగా అలరించిన వృషభరాజుల రాతిదూలం పోటీలు. -ప్రథమ విజేతలు తోపుదుర్తి మద్దలిచెరువు వృషభాలు.**



**కుందుర్పి, ఫిబ్రవరి 3 మనం న్యూస్ ;** మండల పరిధిలోని అఫిలేపల్లి గ్రామంలో గత నెల 31 నుంచి ఈ నెల 13 వరకు నాలుగు రోజులు పాటు జరిగిన బొబ్బిలి కుంట అంజన్న బ్రహ్మోత్సవాలు మంగళవారం చివరి రోజు అత్యంత ఘనంగా ముగిశాయి. తర్వాత అంజన్న కుందురుపమ్మ పాతన్న,దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేపట్టారు. స్వామివారి ఆలయం నుంచి వురాల మొదతో గ్రామ వీధుల గుండా పోతుల రాజులుచే సుందరమైన రంగురంగుల అలంకరణతో ఊరేగింపు చేశారు. అనంతరం పోతుల రాజుల ఆధ్వర్యంలో గ్రామంలో శాంతి కోసం వెరిజిల్లాలని ఆకాంక్షిస్తూ గావు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తిలకించడానికి విశేష సంఖ్యలో జనులు పాల్గొన్నారు.



**-ప్రజ లను విశేషంగా అలరించిన రాతిదూలం లాగడం పోటీలు.**

అంజన్న జాతర సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో రాతిదూలం లాగుడు పోటీల్లో వృషభరాజలచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8 జట్లు పలు గ్రామాల నుండి పాల్గొన్నాయి. ఈ పోటీలో పోటా పోటీగా ఆశక్తికరంగా జరిగాయి. ఈరాతి దూలం లాగుడు పోటీలను ప్రజలను విశేషంగా అలరించాయి. ఈ పోటీలలో ప్రథమ విజేతలుగా 20 రౌండ్ లులో వృషభరాజులు రాతిదూలాన్ని లాగి మద్దల చెరువు కొండయ్య, వృషభలు, తోపుదుర్తి రాజన్న వారి వృషభలు లాగాయి. వీరికి చలో సగం రూ, 30,000లు బహుమతులను గ్రామ పెద్దల చేతుల మీద అందజేసినారు . రెండో బహుమతి గార్లదిన్నె రాజన్న వృషభ రాజులచే 4,721 అడుగులును, మూడవ, ఊరుకొండ ఈరన్న గ్రామం, వీరేష్ వృషభ రాజులు 4,5125 అడుగులును, నాలుగవ స్థానంలో బళ్లారి ఆనంద రెడ్డి వృషభ రాజులు 4, 580 అడుగుల లాగాయి. ఐదవ స్థానంలో చెన్నై కొత్తపల్లి సనప మాధవరెడ్డి వృషభ రాజులు 4,873 అడుగులు లాగాయి. ఆరవ స్థానంలో ధర్మావరం రవీందర్ రెడ్డి వృషభ రాజులు 3,986 అడుగులు లాగాయి. ఏడవ స్థానంలో ధర్మవరం గొల్లలదొడ్డి వీరేష్ యాదవ్ వృషభ రాజులు 3676 అడుగులు లాగాయి. ప్రతి జట్టుకు రూ,2,000లు రూపాయలు చొప్పున కన్సిలేషన్ బహుమతులను నిర్వాహకులు అందజేయడం జరిగింది. అంజన్న జాతరను, రాతిదూలం లాగుడు పోటీలను దిగ్విజయంగా సఫలం చేసినందుకు, పశుపోషకులకు, ఈ పోటిలకు సహాయం చేసిన విరాళాధాతలకు, ఓపిక సహనంతో పోటీలను తిలకించిన ప్రజలకు, ప్రతి ఒక్కరికి అంజన్న స్వామి ఆశీర్వాదాలు ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## రీ సర్వే భూముల రైతులకు రెవెన్యూ అధికారులు పట్టాదారు పుస్తకాల పంపిణీ

**పెనుకొండ/పరిగి (మన న్యూస్) ఫిబ్రవరి 03.** ఆంధ్రప్రదేశ్‌లో రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు ప్రభుత్వం అత్యంత భద్రతా ప్రమాణాలతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తోంది. రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామ సభల ద్వారా, తప్పులు లేని రికార్డులతో రాజముద్రతో కూడిన పుస్తకాలను నేరుగా రైతులకు అందజేస్తున్నారు.క్యూఆర్ కోడ్‌తో కూడిన ఈ పాస్‌పుస్తకాల ద్వారా రైతులు తమ భూమి వివరాలను ఆన్‌లైన్‌లో సులభంగా సరిచూసుకోవచ్చుయని అధికారులు పేర్కొన్నారు.శ్రీ సత్యజిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,ఆర్డీవో ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు పరిగి తాహసిల్దార్ హసీనా సుల్తానా చేతుల మీదుగా మంగళవారం యర్రగుంట గ్రామ సభలో రీ సర్వే పూర్తిచేసుకున్న భూముల రైతులకు రెవెన్యూ అధికారులు పట్టాదారు పుస్తకాల పంపిణీ చేశారు.గ్రామ సచివాలయ సిబ్బంది ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అవార్డు గ్రహీత దేవాదాయ శాఖ అధికారికి ఆలయ చైర్మన్ సన్మానం.

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 03.:** పట్టణంలోని శ్రీ పేట వెంకటరమణ స్వామి దేవాలయం అధికారిగా విధులు నిర్వహిస్తున్న నరసింహామూర్తికి మంగళవారం ఘన సన్మానం జరిగింది.అదే విధంగా విధి నిర్వహణలో అంకితభావంతో దేవాలయాలలో సేవలందించిన లేపాక్షి దుర్గ వీరభద్ర ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహామూర్తికు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డు అందించారు. ఆయన సేవలను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ మంగళవారం మధ్యాహ్నం ఆలయంలో నరసింహామూర్తిని ఘనంగా సన్మానించారు.

## పలుచోట్ల శక్తి టీం పోలీసులు అవగాహనా కార్యక్రమాలు

**గాండ్లపెంట ఫిబ్రవరి 4 మనం న్యూస్:** సబ్ డివిజన్ శక్తి టీం మండలంలోని కమతంపల్లి, కటారుపల్లి గాండ్లపెంట తదితర ప్రాంతాల్లో తిరిగి, శక్తి యాప్ గురించి వివరించడం జరిగినది శక్తి యాప్ వల్ల ఆపదలో ఉన్నవారు శక్తి యాప్ ఉపయోగించి రక్షణ పొందవచ్చును అనే దానిపైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు ఆడపిల్లలు వారి వారి మొబైల్ నందు శక్తి యాప్ డౌన్లోడ్ చేపించి దాని పనితీరును చూపించడం జరిగినది అలాగే బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్, పోక్సో యాక్ట్ గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఎమర్జెన్సీ నెంబర్లు 100,112,101,



108,1098,1930,ఆపద సమయం లో, పోలీస్ వారిని సంప్రదించవచ్చు, అని ప్రజలకు వివరించడం. జరిగింది, ఇందులో శక్తి టీం హెచ్ సి గంగాధర్, కె. చలపతి అను వారు పాలుగోన్నారు.

# మహిళా సమస్యలకు...అసలైన పరిష్కార వేదిక ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు...

**-పుట్టపర్తిలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం ఒక తలమానికం...**
**---జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్లోనూ ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు ప్రారంభించాం...**
**---సత్ఫలితాలు ఇస్తున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు...దాతల సహకారం మరువలేనిది...**
**----డీఎస్పీ కార్యాలయంలో ఫ్యామిలీ.. ఉమెన్స్ కౌన్సిలింగ్ సెంటర్ ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ...**
**---డిఎస్పి విజయ్ కుమార్ బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్....**

**పుట్టపర్తి ఫిబ్రవరి 3 మనం న్యూస్:** కుటుంబాలతో పాటు సమాజంలో పలు సమస్యలు ఎదుర్కొంటున్న గృహిణులు, మహిళలకు చేయూతను అందించడం కోసం అసలైన మహిళా సమస్యల పరిష్కార వేదికగా పుట్టపర్తి ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ నిలుస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పుట్టపర్తి డీఎస్పీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ను ఎస్పీ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ... కౌన్సెలింగ్ కోసం వచ్చే మహిళలకు పోలీసులు అన్ని విధాల అండగా నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రీవెన్స్ లో రెవెన్యూ సమస్యల తర్వాత కుటుంబ తగాదా కేసులే ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. బాధిత మహిళలకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి లాయర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, పోలీసు, మహిళా ప్రతినిధితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వారు పరస్పరం రాజీ పడి సంతోషంగా జీవించడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలోని ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ జిల్లాకే ఆదర్శంగా నిలిచేల సమస్యలు పరిష్కరించి మహిళలు, గృహిణులకు భరోసా ఇస్తామన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కుటుంబ సమస్యల పరిష్కరించడంలో ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లో ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. 40 రోజుల క్రితం కదిరిలో ప్రారంభించిన కౌన్సిలింగ్ సెంటర్లో 27 ఫిర్యాదులు అందగా అందులో 16 వరకు పూర్తిగా భార్యాభర్తలకు కౌన్సిలింగ్ చేయడంతో వారు సంతోషంగా ఉన్నామని తెలియజేశారన్నారు.అందుకోసమే ఇటువంటి కౌన్సిలింగ్ సెంటర్లోని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని తగిన సెంటర్ల ఏర్పాటుకు తగిన సహకారం అందించిన దాతలకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. మహిళా నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామని, అందులో భాగంగానే ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కదిరి, పెనుగొండ, ధర్మవరంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు



చేశామన్నారు. దానికి రెండు రోజులు, అవసరమైతే 24 గంటలు సిబ్బంది సెంటర్ లో అందుబాటులో ఉంటారన్నారు. అన్ని వసతులతో కూడిన కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటయ్యేందుకు కృషి చేసిన పుట్టపర్తి డీఎస్పీ విజయ కుమార్, బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి విజయ్ కుమార్, సీఐలు, శ్రీనివాసులు, సురేష్,ఎస్ఐ లు ఎ క్రాంతి కుమార్ , మల్లికార్జున్రెడ్డి పి గోపాలకృష్ణ , న్యాయవాదులు, అతవు రహిమాన్ జయ భారతి రామిరెడ్డి, ఎన్జీవో ప్రతినిధులు మహిళలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.










## పురంలో ట్రాఫిక్ సిగ్నల్స్

### మూడు ప్రధాన కూడలిలో ఏర్పాటు కోసం సన్నాహాలు..

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 03. :** హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ గారి ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో గురునాథ్ థియేటర్ ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మరియు రహమత్పూర్ సర్కిల్ నందు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుటకు మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన కూడలి అయిన గురునాథ్ థియేటర్ ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మరియు రహమత్పూర్ సర్కిల్ నందు త్వరలోనే 67 లక్షల రూపాయలతో ఎస్పిటి నెట్వర్క్ ఏజెన్సీ వారితో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామని, దీనివలన ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందని, ట్రాఫిక్ నిబంధనలు అధికమించిన వారికి రుసుము వేయబడుతుందని పేర్కొన్నారు. ఇంకా మరెన్నో అభివృద్ధి పనులలో హిందూపురం ముందు బాటలో నడుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఈ లోకేష్, కౌన్సిలర్ ఇర్షాద్, టిడిపి నాయకులు డైమండ్ బాబా,వెంకట స్వామి, నాగేంద్ర, శ్రీధర్, ట్రాఫిక్ ఎస్.ఐ. పాల్గొన్నారు.




## ప్రభుత్వ (ఊరి) బడిలో విద్యార్థులను చేర్పిద్దాం - ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం - యు టి ఎఫ్

**గాండ్లపెంట ఫిబ్రవరి 4 (మనం న్యూస్):** బడి అంటే ఉపాధ్యాయులు, విద్యార్థి, నాలుగు గోడలు, సిలబస్, పరీక్షలు, ర్యాంకులు మాత్రమే కాదు. ఈ బడి చుట్టూ సమాజం ఉంది. భవిష్యత్తులో ఈ బడిలో తయారయ్యే బాలబాలికలు సమాజ అవసరాలు తీర్చగలిగిన వనరులుగా మారాలి అనేది విద్య యొక్క లక్ష్యం. ఆ లక్ష్య సాధన మన చేతుల్లోనే ఉంది. కాబట్టి అటువంటి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ఉపాధ్యాయులందరి బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు ప్రసాద్,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, రాష్ట్ర కౌన్సిలర్ చెన్నూరు తాహెర్ వలి పిలుపునిచ్చారు. ఈ రోజు గాండ్లపెంట మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ భావిభారత పౌరులను సమాజం పట్ల బాధ్యతగా, కుటుంబం పట్ల గౌరవంగా తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునే పౌరుడుగా తయారు చేయటం మన బాధ్యతగా భావించి పని చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2026-27 నూతన అకాడమిక్ సంవత్సరం 2026 జూన్ ప్రారంభం కాబోతుంది. బడి ఈడు కలిగిన పిల్లలందరూ మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే దానికోసం ఉపాధ్యాయులుగా మనం ప్రత్యేక భాధ్యతలు తీసుకోవాలి. తల్లిదండ్రులకు ప్రభుత్వ బడి పట్ల నమ్మకాన్ని కలిగించే బాధ్యతను కూడా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు ప్రభుత్వ బడి నీతి, నిజాయితీగా కులమత బేధం లేకుండా అందరం కలిసి ఉండే సమానత్వ భావం నేర్పింది. మన భవిష్యత్తుకు భరోసానిస్తూ మనకి ఆర్థిక శక్తినిచ్చింది. మన బిడ్డల్ని తీర్చిదిద్దుకునే అవకాశం ఇచ్చింది. ఇప్పుడు అలాంటి బడి బలహీనం కాకుండా బలోపేతం కోసం మనం కృషి



చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ బడిలో ఉన్న సదుపాయాలని పిల్లల తల్లిదండ్రులకు చెప్పి, వారిలో ప్రభుత్వ బడిపై నమ్మకాన్ని కలిగించాలి. మీ బిడ్డలను భావిభారత పౌరులుగా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన మనుషులుగా తీర్చిదిద్దుతామనే ఒక భరోసా, నమ్మకాన్ని సమాజానికి కల్పించే పని చేద్దామని చెప్పారు. అందుకోసమే యు టి ఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి నుండి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ పనిలో యూటీఎఫ్ నాయకులు , కార్యకర్తలే కాకుండా ఉపాధ్యాయ మిత్రులందరూ భాగస్వామ్యం కావాలని కోరడం జరిగింది. అనంతరం క్యాంపెయిన్ కు సంబంధించిన గోడ పత్రికలను స్థానిక నాయకులు రమణ నాయక్, బిట్రా శ్రీనివాసులు, చంద్రశేఖర్,మహేష్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, చిన్నప్పయ్య, మురాద్ షా వలి, హరి ప్రసాద్, లక్ష్మీనారాయణ రెడ్డి, ఉమామహేశ్వర, రాజశేఖర్, వివేకానంద రెడ్డి, రాజారత్నం,నాగ శేషు తదితరులు కలసి ఆవిష్కరించడం జరిగింది.

## లేపాక్షి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఏర్పాట్లు గూర్చి సమావేశం

**హిందూపురం/లేపాక్షి (మనం న్యూస్) ఫిబ్రవరి 03.** హిందూపురం నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం లేపాక్షి గ్రామంలో వెలసివున్న శ్రీ వీరభద్ర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుండి 18 వ తేదీ వరకు జరుగునని కమిటీ సభ్యులు తెలిపారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్ల గురించి మంగళవారం సదరు ఆల యమునందు ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి మరియు ఆలయ చైర్మన్ రమానందన్ గ్రామ పెద్దలు మరియు సర్పంచ్ ఆదినారాయణ ప్రజా ప్రతినిధులందరితో కలిసి ఉత్సవాల ఏర్పాట్లు విషయమై చర్చించామని ఈవో నరసింహమూర్తి పేర్కొన్నారు.

## నేరుగా ప్రజల వద్దకే మున్సిపల్ యంత్రాంగం

### 22వ వార్డులో చైర్పర్సన్ తలారి గౌతమి సోముశేఖర్ క్షేత్రస్థాయి పర్యటన

### ఎక్కడి సమస్యలు అక్కడే పరిస్కారం

**కళ్యాణదుర్గం: ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం పనిచేస్తోంది. కళ్యాణదుర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు..మంగళవారం ఉదయం మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి తలారి గౌతమి సోమశేఖర్.మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్తో కలిసి 22వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. జిల్లా పార్లమెంట్ కార్యదర్శి కొలిమి షామీర్ ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది. నేరుగా ప్రజల వద్దకే.. సమస్యల గుర్తింపు ?వార్డులోని ప్రతి వీధిని సందర్శించిన చైర్పర్సన్, స్థానిక ప్రజలతో నేరుగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ వార్డులోని ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ: మురుగునీటి కాలువల నిర్వహణ మరియు శుభ్రత. మంచినీటి సరఫరా?త్రాగునీటి పంపిణీలో ఎదురవుతున్న ఇబ్బందులు. వీధి దీపాలువార్డులో వెలగని వీధి దీపాల పునరుద్ధరణ. ?అన్నా క్యాంటీన్ సందర్శన పర్యటనలో భాగంగా వార్డులోని అన్నా క్యాంటీన్ను చైర్పర్సన్ మరియు అధికారులు సందర్శించారు. అక్కడ అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించి, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ?ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని ఆదర్శవంతంగా మారుస్తామని చెప్పారు. ?"వార్డులో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించాం. పెండింగ్లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తాం" అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యంత్రాంగంతో పాటు పలువురు పార్టీ నాయకులు ?మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు ఇటుకల రామాంజినేయులు. 22వ వార్డు అధ్యక్షులు చంద్రశేఖర్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్ భాష, మునీర్ ఖాన్. మున్సిపల్ అధికారులు, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.



# గిరిజన సంక్షేమ శాఖ సమీక్ష సమావేశానికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరు

**గుత్తి ఫిబ్రవరి 03 ( మనం న్యూస్)** గుత్తి మండలం పి.యర్రగుడి గ్రామంలో మంగళవారం అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషనర్ మెంబర్ పీవీపీ వెంకటప్ప, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జయరాంకు పి.యర్రగుడి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎస్టీ కమిషనర్ మెంబర్ పీవీపీ వెంకటప్పను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాష్ట్రంలో పెద్దపీట వేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అలాగే పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించే పార్టీ కూడా తెలుగుదేశం పార్టీయేనని పేర్కొన్నారు. దానికి నిదర్శనంగా గుత్తి మండలం పి.యర్రగుడి గ్రామానికి చెందిన వెంకటప్పకు రాష్ట్ర ఎస్టీ కమిషనర్ మెంబర్‌గా బాధ్యతలు అప్పగించడాన్ని పేర్కొంటూ, ఇది తనకూ గుంతకల్లు నియోజకవర్గ ప్రజలకూ గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా పీవీపీ వెంకటప్పకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీవీపీ వెంకటప్ప మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తనపై నమ్మకంతో రాష్ట్ర ఎస్టీ కమిషనర్ మెంబర్‌గా బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడతా నని సభాముఖంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం, మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్‌తో దేశాభివృద్ధికి దిశానిర్దేశం - బిజెపి నాయకులు వేణుగోపాలరావు

**పరిగి (మనం న్యూస్) ఫిబ్రవరి 03.** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం పరిగి మండల బీజేపీ కార్యాలయంలో ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై బీజేపీ నాయకుడు పరిగి వేణుగోపాలరావు విలేఖరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని రూపొందించిన ఈ బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం కల్పించారని తెలిపారు. ముఖ్యంగా రైతులు, యువత, మహిళలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్ అంశాలను కూడా ఆయన వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, రైల్వే, విద్య, ఆరోగ్య రంగాలకు కేంద్ర ప్రభుత్వం గణనీయమైన నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రంతో పాటు దేశం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ ఎన్ ఎల్ మూర్తి,సంపత్,శివ,నరసింహమూర్తి, తదితరులు పాల్గొనారు.

## గ్రూప్ వన్ లో విజయం సాధించిన దేవాంగం ముద్దుబిడ్డ...

**- అభినందించిన జీఎస్టీ అకౌంటెండ్లు..**

**వాలయం కాలనీ ప్రజలు..నాయకులు....**



**గోరంట్ల ఫిబ్రవరి 3 మనం న్యూస్...**

గోరంట్ల పంచాయితీ చౌడేశ్వరి కాలనీ చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దేవాంగం శ్రీనివాసులు కుమార్తె దేవాంగం జీవనజ్యోతి ఇటీవల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్- 1 పరీక్షల్లో విజయం సాధించి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ (సీటీవో) పోస్ట్ కి సెలెక్ట్ అయిన సందర్భంగా శివాలయం కాలనీకి చెందిన ప్రజలు మరియు టిడిపి నాయకులు మంగళవారం సాయంత్రం జీవనజ్యోతి నివాసానికి వెళ్లి, గ్రూప్- 1 విజేత దేవాంగం జీవనజ్యోతి ని, మరియు జీవనజ్యోతి తల్లిదండ్రులు దేవాంగం కోమల శ్రీనివాసులు ను ఘనంగా పూలమాలలతో సత్కరించి, సెలవులతో సన్మానిస్తూ...శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేవాంగం జీవన జ్యోతి భవిష్యత్తులో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షల్లో కూడా విజయం సాధించి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అకౌంటెంట్ హనుమంత్ రెడ్డి, జిఎస్టి అకౌంటెంట్, మనం రిపోర్టర్ క్రిష్టప్ప, బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ సద్దా శివ, స్థానిక టిడిపి నాయకులు నిమ్మల కృష్ణమూర్తి (మాజీ వార్డ్ మెంబర్), పిట్టా తిరుమలేశు , దేవాంగం అంబే వెంకటరమణ, ఎలుగోటి ఆది, బొజ్జులయ్య, స్టోర్ డీలర్ త్యాగరాజు, వేణు, సురేష్, చంద్ర, పాండు, పురుషోత్తం, ఆగిశం కృష్ణమూర్తి, ముక్తాపురం చంద్రమోహన్ పాల్గొన్నారు.






## 'చలో పోతిరెడ్డిపాడు'ను విజయవంతం చేయండి కళ్యాణదుర్గంలో వైస్సార్సీపీ నాయకుల పిలుపు

**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 3 మనం న్యూస్** : రాయలసీమ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 'చలో పోతిరెడ్డిపాడు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కళ్యాణదుర్గం నియోజకవర్గ వైస్సార్సీపీ కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5వ తేదీ గురువారం ఉదయం 10:00 గంటలకు నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గంలోని పోతిరెడ్డిపాడు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి కుమ్మక్కై రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకుంటున్నారు

ఈ ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రాయలసీమ రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

రాయలసీమ హక్కుల సాధన కోసం, ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలనే డిమాండ్‌తో ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి పార్టీ కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, కౌన్సిలర్ తిరుమల వెంకటేశులు, , కళ్యాణదుర్గం రూరల్, టౌన్ కన్వీనర్లు , గోళ్ళ సూరి, ఐ సుధీర్, జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు ఎర్రంపల్లి కృష్ణమూర్తి, పోలార్పు నరేష్, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి బోరంపల్లి రామిరెడ్డి టైలర్ శీను పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూబనపల్లి నాగరాజు మున్సిపాలిటీ అధ్యక్షులు దొడగట్ట మురళి తాలూకా వాణిజ్య విభాగం కార్యదర్శి బసవరాజు వేణు ఆనంద్ గాజుల అంజి కోటవీధి దేవా కోట వీధి బాబి తలారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంటే, దానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ఎందుకు ఉద్యమం చేయలేదంటూ

**మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు**

**వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.**

**శెట్టూరు ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** మండల పరిధిలోని ఐదకల్లు గ్రామంలో ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. వైఎస్ షర్మిల మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టం పేదల జీవనాధారమని తెలిసినా, దాన్ని కాపాడేందుకు జగన్ ఎందుకు గొంతెత్తలేదని ప్రశ్నించారు. కేంద్రం చట్టాన్ని మార్చి పథకాన్నే చంపేస్తుంటే, ప్రతిపక్ష నేతగా రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయాల్సిన బాధ్యత జగన్‌కు లేదా? అని నిలదీశారు.ఉపాధి హామీ చట్టం రద్దయితే గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం, వలసలు, ఆకలి చావులు తప్పవని హెచ్చరించారు. కరువు జిల్లాల్లో ఇక దేవుడే దిక్కు అన్న పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త ఉపాధి చట్టం తమకు వద్దని, మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకమే కావాలని ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమంలా ప్రజల మద్దతుతో నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తామని, 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రత్యేక హోదా ఇవ్వడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్రం రాజధాని నిధులు ఇవ్వకుండా అప్పులే ఇస్తోందని, పోలవరం ఎత్తు తగ్గిస్తూ, ఉపాధి హామీని కూడా పీకేస్తోందని ఆరోపించారు.ప్రజలందరికీ కనువిప్పు కలగాలని, కొత్త పథకం వద్దు ఉపాధి హామీ పథకమే కావాలని షర్మిల స్పష్టం చేశారు.





# రైతుల భూములుకు హక్కు పూర్తి భద్రత కల్పించడమే సర్కార్ లక్ష్యం.

-తొలత పాస పుస్తకాలను పరిశీలించిన ఆర్డిఓ.
నిజవల్లిగ్రామంలో రైతులుకు రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలు పంపిణీ.
... కళ్యాణ దుర్గం ఆర్, డి ఓ, వసంత బాబు.



**కుందుర్పి, ఫిబ్రవరి 03 మనం న్యూస్ :** రైతుల భూములుకు హక్కులకు పూర్తి భద్రత కల్పించడమే రాష్ట్ర సర్కారు లక్ష్యమని కళ్యాణ దుర్గం, రెవెన్యూ డివిజనల్ అధికారి, ఆర్డీవో వసంత బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నిజవల్లి గ్రామం లో నూతన పట్టాదారు పాసు పుస్తకాలకు రాజముద్ర గల పాసు పుస్తకాలను ఆర్డిఓ వసంత బాబు చేతుల మీదుగా రైతులకు 380 పంపిణీ చేశారు. అంతక మునుపు పాసుపుస్తకాలు ను ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర సర్దార్ ఆదేశాల మేరకే. రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేశారని తెలిపారు. అన్ని గ్రామాల్లో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూముల కొనుగోలు సమయంలో సర్వే చేయించు కోకపోవడం వల్ల అనేక సమస్యలు తలెత్తు తున్నాయని గుర్తు చేశారు, భూమిని కొనేటప్పుడు తప్పనిసరిగా సర్వే చేయించుకోవాలన్నారు, కొనుగోలు చేసిన మేరకే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు, ప్రజలకు ఆయన సూచించారు. సర్వే చేయకుండా భూమి కొనుగోలు చేస్తే పత్రాల్లో ఉన్న వివరాలకు, భూమిపై వున్న వాస్తవ పరిస్థితికి తేడాలు వస్తాయని తెలిపారు. ఈ సమస్య రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లోనూ విస్తృతంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో సర్వేయర్ అందుబాటులో ఉంటారని, సర్వేకు దరఖాస్తు చేసుకున్నప్పుడు నోటీసు జారీ అవుతుందని చెప్పారు, నోటీసు రోజున రైతులు హాజరైతే వారం రోజుల్లో సర్వే పూర్తవుతుందని తెలిపారు. సబ్ డివిజన్ సర్వేను 15 రోజుల్లో, నూతన పట్టాదారు పాసు పుస్తకం జారీని 30 రోజుల్లో పూర్తి చేయాల్సిన నిబంధనలు ఉన్నాయని వివరించారు. భూ సంబంధిత సేవలైన సర్వే, మ్యుటేషన్, అడంగల్, 22-ఏ చుక్కల భూములు, తదితర పథకాల సేవలు గ్రామ సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా, వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వివరించారు. రీ-సర్వే సమయంలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో నోటీసులు జారీ చేసి, రోవర్ సహాయంతో కొలతలు తీస్తారని అన్నారు, వచ్చిన విస్తీర్ణ వివరాలను సంబంధిత రైతులకు తెలియజేస్తారని చెప్పారు. సర్వే సమయంలో హద్దులు కొలిచేటప్పుడు రైతులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆర్డిఓ కోరారు. రైతులకు పంపిణీ చేసిన పాస్ పుస్తకాలలో తప్పులు ధరలు ఉంటే వాటిని సవరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి మాట్లాడుతూ... భూ రికార్డుల పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. తహసీల్దారు,డి, ఓబలేష, డి టి ఆర్ తిప్పేస్వామి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 9న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి కదిరప్ప

**కదిరి రూరల్ ఫిబ్రవరి 3 మనం న్యూస్** ఈనెల9న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప తెలిపారు మంగళవారం రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీలో ప్రచారం చేపట్టారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లో ఉపాధి హామీ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. మరవతాండాలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి కూలీలతో విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు . గ్రామీణ ఉపాధి కూలీల ప్రధాన డిమాండ్లను ప్రజల్లోకి తీసుకెళ్లారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంయథావిధిగా కొనసాగించాలిగ్రామీణ ఉపాధి పథకంలో 200 రోజులు పని కల్పించాలి,రోజువారి కూలీని రూ800కి పెంచాలి, కూలీలకు చట్టబద్ధంగా కల్పించాల్సిన హక్కులు పూర్తిగా అమలు చేయాలి,గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎలాంటి కోతలు లేకుండా యథావిధిగా కొనసాగించాలిఅని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 9వ తేదీన కదిరి ఏపీఓ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు గ్రామీణ ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం ఉప ప్రధాన కార్యదర్శి గుదాల రమణ,చంద్ర ఇందరమ్మ, రాజు ,ఉపాధి మేట్లు తిరుపాల్ నాయక్, గ్రామీణ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## శతవసంతాలు పైచిలుకగా జీవించి తనువు చాలించిన వృద్ధరాలు

-ఆమె మృతితో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుము.
110 వయసులో కన్నుమూసిన హోసూరు, లక్ష్మక్క
వ్యక్తి జీవించడం శతక వయస్సు దాటడమే గొప్ప విషయం.
-ఇప్పటిలో శతవసంతాలు దాటేలా జీవించడం చాలా గొప్ప విషయం.
-నేడు 50 వసంతాలు దాటడమే జీవించడం చాలా కష్టతరంగా ,ఘనంగా మారిన వైనం.
-నేడు ప్రతిదీ కలుషితమైన ఆహార పదార్థాలు.
అలనాటివారు తల్లిదండ్రులే నేటికీ బ్రతికారు, కానీ వీరి పిల్లలే మృతి చెందుతున్నారు.
-లక్ష్మక్క చివరిసారిగా తిలకించేందుకు తండోపతండాలుగా వచ్చిన జనం.



**కుందుర్పి, ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామం లో బలిజ, కులస్తురాలు , హోసూరు లక్ష్మక్క శత వసంతాల పైచిలుకుగా పది ఏళ్ల జీవించి తనవు చాలించారు. ఈ క్రమంలోనే హోసూరు లక్ష్మక్క అత్యంత దీర్ఘాయుష్ సాధించిన 110 ఏళ్ల వృద్ధురాలు సోమవారం రాత్రి ఆమె స్వగృహంలోనే తుది శ్వాస విడిచారు. అనారోగ్యభారం కారణంగా గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె స్వగృహంలో ప్రశాంతంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు విలేకరులకు సమాచారం తెలిపారు. ఆదరణ జీవనం సహజ ఆహారం అలవాట్లు క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ఆమె దీర్ఘాయుష్షుత్తు కారణమని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. నాలుగు తరాలు కుటుంబాన్ని చూసి ఆమె బండమీద పల్లి గ్రామానికి పెద్దదిగా నిలిచారు. ఆమె మృతితో గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది. పలువురు పెద్దలు ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు బ్రతకాలి వెనుక కుమారులు కుమార్తెలు మనవళ్లు మునిమలు ఉన్నారు. నేటి సమాజంలో వ్యక్తులు జీవించడంలో కలుషిత ఆహార పదార్థాలను భుజించడం వల్ల, మానసిక ప్రశాంతత లోపించడం, ఐదు పదుల వసంతాలు వ్యక్తి దాటడమే గగనమైన కష్టతరమైన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వ్యక్తి జీవితమే జీవించినంత కాలం ఆరోగ్యంగా ఉంటేనే అదే కోటి జన్మల పుణ్యఫలం. అందుకే అలనాటి పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అని నినాదాన్ని చెప్పారు పెద్దలు.

## శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపే పరమావధిగా సొంత ఊరి బడికి 'యువ' బాసట

మాకొడికి గ్రామం ఉన్నత పాఠశాల కోసం గ్రామ యువకుడు వడ్డే శ్రీనివాసులు తన వంతుగా రూ. 20 వేలు విరాళం



**శెట్టూరు: ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకోవాలని కళ్యాణదుర్గం కళ్యాణదుర్గంఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్ర బాబు ఇచ్చిన పిలుపు యువతలో స్ఫూర్తిని నింపింది. ?ఈ పిలుపుకు స్పందించి, మాకొడికి గ్రామానికి చెందిన యువకుడు శ్రీనివాసులు తన సొంత ఊరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జెడ్ పి హై స్కూల్ అభివృద్ధి కోసం తన వంతు సాయంగా రూ. 20,000/ఇరవై వేల రూపాయలు) విరాళంగాలి ప్రకటించారు. ఈ మొత్తాన్ని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పిలుపుతో యువత ఇలా ముందుకు రావడం శుభపరిణామం అని, ఈ విరాళం పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**కదిరి ఫిబ్రవరి 3 మనం న్యూస్** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కదిరి పట్టణ కార్యదర్శి బాబ్ జాన్, జగన్మోహన్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు శివ ఫక్రుద్దీన్, మహబూబ్ బాషా, రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర లో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లు గా తెచ్చిందన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారన్నారు. 12వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

## ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**కదిరి రూరల్ ఫిబ్రవరి 3 మనం న్యూస్.**



ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రూరల్ పరిధిలోని పట్నం పిహెచ్ సి నందు వైద్యాధికారికి ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈనెల 12వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ఆశా వర్కర్స్ అందరూ పాల్గొంటామని తెలిపే విధంగా ఈరోజు ఆశా డే లో మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రాలు ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని ఇతర న్యాయమైన డిమాండ్స్ తో పాటు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు అంజినమ్మ, రమాదేవి, నాగలక్ష్మి, రమణమ్మ, సరస్వతి ,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ నేతలకు రక్షణ కల్పించండి,ఈ హత్య రాజకీయాలు ఇంకెన్నాళ్లు

- వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ టైలర్ వన్నూరు స్వామి



**సెట్టూరు ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఇచ్చినటువంటి నుండి రాష్ట్రంలో దళితులకు ఎమ్మార్పీఎస్ నేతలకు, రక్షణ లేకుండా పోతుంది, రాష్ట్రంలోఎక్కడ చూసినా మాదిగలనే టార్గెట్ చేస్తూ, పార్టీల పేరుతో అతి కిరాతకంగా చంపుతున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేను పెద్ద మాదిగ, మాదిగల పెద్దకొడుకును అని చెప్పుకొని, మాదిగల డప్పు కొట్టి, మాదిగల ఓట్లతో గద్దెనెక్కి, మాదిగలను అతి కిరాతకంగా చంపుతున్నారు. గుండమ్మ అనే మాదిగ మహిళపై పొలంలోనేట్రాక్టర్ ఎక్కించి చంపడం జరిగింది, మరల ఎమ్మార్పీఎస్ నేత, అనంతపురం రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ ని జెసిబి టిపర్తో గుద్ది, కత్తులతో అతికిరాతకంగా నరికి హత్య చేయడం జరిగింది. మరల మంద సల్మాన్ మాదిగ గారిని అతి కిరాతకంగ హత్య చేయడం జరిగింది, కర్నూలు జిల్లా బొందిమడుగుల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నేత టిఎం రమేష్ని అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది, రాష్ట్రంలో దళితులను అడుగడుగునా అస్పృశ్యత, అంటరానితనం దాడులు దౌర్జన్యాలు గ్రామ బహిష్కరణలు చేస్తూనే ఉన్నారు, రాష్ట్రంలో 29 మంది దళిత ఎమ్మెల్యేలు, 4 దళితఎంపీలు, మాదిగ హోంమంత్రివర్యులు ఉండి, ఒక్కరు కూడా రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, మాదిగలపై జరుగుతున్న హత్యలు, దాడులు దౌర్జన్యాలు అరికట్టడంలో ఒక్కమాట కూడా మాట్లాడలేదు. చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ గార్లు బూతుమాటలు మాట్లాడి అగౌరపరిచినారని, భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు పొంది, ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా పదవులు అనుభవిస్తూ, తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం, సామాజిక న్యాయం కోసం, విశేష కృషి చేసిన ఎమ్మార్పీఎస్ నేతలపై జరుగుతున్న దౌర్జన్యాలు దాడులు హత్యలు, అస్పృశ్యత,అంటరానితనూ, కులవివక్షత, గ్రామ బహిష్కరణల గురించిమాట్లాడడంగాని, ఖండించడంగాని జరగడంలేదు. ఇప్పటికైనా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, మాదిగలపై దౌర్జన్యాలు, హత్యలు, ఉంటానినితనం, కుల వివక్షత, గ్రామ బహిష్కరణల నుండి కాపాడి, రక్షణ కల్పించి, అరికట్టాలన్నారు.

# అంగన్వాడీ వేతనాలు పెంచాలి... గ్రాట్యూటీ చట్టం అమలు చెయ్యాలి



**రాయదుర్గం ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామ్ ప్రవేశపెట్టిన 2026-27 సంవత్సరం బడ్జెట్ నిధులు పెంచాలని అలాగే అంగనవాడీలకు వేతనాలు పెంపు, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టం అమలు చేయాలని సిపిఎం జిల్లా సభ్యులు మల్లికార్జున ఆధ్వర్యంలో అంగన్వాడీ నిర్వకులతో కలిసి ఐసిడిఎస్ ఎదుట ధర్నా చేపట్టి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026-27 కేంద్ర బడ్జెట్లో 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ సహా దాదాపు ఒక కోటి మంది స్కీమ్ వర్కర్ల దుస్థితి మరియు హక్కులపై మాట్లాడకపోవడాని అన్యాయ మన్నారు.ఇతర స్కీం వర్కర్లకు ప్రాథమిక సేవల పథకాలలో మౌలిక సదుపాయాలు మరియు సేవల నాణ్యతపై బడ్జెట్ మౌనంగా ఉంది, కేటాయి పులలో ఎటువంటి పెరుగుదల లేదు.కార్మిక చట్టాల ద్వారా 'అన్ని కార్మికులకు కనీస వేతనాలు అందిస్తున్నట్లు' గొప్పలు చెప్పుకుంటున్న భారత ప్రభుత్వం, అంగన్వాడీ కార్యకర్తలకు నెలకు కేవలం రూ.2700 మరియు అంగన్వాడీ సహాయ కులకు నెలకు రూ.1350 వేతనంగా చెల్లిస్తోంది. 2018 నుండి సామాన్య ప్రజలకు ఆహారం, ఆరోగ్యం మరియు విద్య వంటి ప్రాథమిక సేవలను అందించే ఈ గ్రాస్ రూట్ స్థాయి కార్మికుల వేతనంలో ఎటువంటి పెరుగుదల లేదు.స్కీమ్ కార్మికులకు సామాజిక భద్రత లేదా పెన్షన్ లేదు. అంగన్వాడీ కార్యకర్తలు మరియు సహాయకులకు గ్రాట్యుటీ మంజూరు చేస్తూ 2022లో సుప్రీంకోర్టు ఇచ్చినఉత్తర్వులనుకూడా ప్రభుత్వం ఇంకా అమలు చేయలేదు, అయితే అంగన్వాడీలు ఉద్యోగులకు కూడా గ్రాట్యుటీ మంజూరు చేస్తున్నట్లు చెప్పి బడ్జెట్ కేటాయింపులు లేవు.2026-27 సంవత్సరానికి సక్షమ్ అంగన్వాడీ పోషణ్ 2.0 కోసం బడ్జెట్ కేటాయింపులు రూ.23100 కోట్లు గత సంవత్సరం బడ్జెట్ రూ.21960 కోట్లు, గత సంవత్సరం తన బడ్జెట్ ప్రసంగంలో, దాదాపు 8 కోట్ల మంది పిల్లలు మరియు 2 కోట్ల మంది గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులకు అనుబంధ పోషకాహారాన్నిఅందించేతపథకానికి "పోషకాహార నిబంధనల కోసం వ్యయ నిబంధనలను పెంచుతామని" ఆర్థిక మంత్రి ప్రకటించారు. అనుబంధ పోషకాహార వ్యయ నిబంధనలను చివరిగా 2017లో సవరించారు! గత ఏడాదిలో ఒక్క పైసా కూడా పెంచలేదు మరియు ఇప్పుడు అమలు నివేదిక 16 ఆర్థిక కమిషన్ అంచనాలో దీనిని మరింత చర్చించాల్సి ఉందని చెబుతోంది! రూ.1140 కోట్ల పెరుగుదల ఉన్న ఏమాత్రం సరిపోవు.అంగన్వాడీ పథకం 2025లో 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 3.38 లక్షలకు పైగా అంగన్వాడీ కేంద్రాలకు స్వచ్ఛమైన తాగునీరు లేదు మరియు 4.61 లక్షల కేంద్రాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. గత నాలుగు సంవత్సరాలలో 2022 బడ్జెట్లో 14 లక్షలలో రెండు లక్షల (సాక్షమ్ అంగన్వాడీలు) 'సాక్షమ్ అంగన్వాడీలు' నిర్మించను న్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దాదాపు 60000 అంగన్వాడీలు మాత్రమే అప్గ్రేడ్ చేయబడ్డాయి. ఈ బడ్జెట్ సాధారణంగా కార్మికుల గురించి మరియు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల పని పరిస్థితులను మెరుగుపరిచేవిదంగాబడ్జెట్ పెంచాలని,అంగన్వాడీలువేతనాలుపెంచాలని అఖిల భారత కమిటీ ఫిబ్రవరి 3, 2026న దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు లో భాగంగా రాష్ట్ర లోని ఆందోళనచేస్తామని తెలియజేసారుఈ కార్యక్రమంలోఅంగన్వాడీవర్కర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గోవిందమ్మ మేరీ కోశాధికారి రాధమ్మ సిఐటియు నాయకులు మధు సెక్టర్ లీడర్లు వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉదిరిపికొండ గ్రామంలో "పొలం పిలుస్తుంది"

ఏవో శుభకర్..




**కూడేరు ఫిబ్రవరి 3 (మనంన్యూస్) :** మండల పరిధిలోని మంగళవారం ఉదిరిపికొండ గ్రామం యందు మండల వ్యవసాయ అధికారి ఏవో శుభకర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని, రబీ పంటల సాగులో తీసుకోవలసిన మెలకువలు గురించి అవగాహన పొందారు.ఈ సందర్భంగా రైతులకు సూక్ష్మ పోషకాలు మైక్రోన్యూట్రియంట్స్, పంటల ఎదుగుదలలో పోషించే కీలక పాత్రను వివరించారు. ముఖ్యంగా వేరుశనగ పంటలో జిప్సం వినియోగం ఎంత ముఖ్యమో, సరైన మోతాదులో వాడినట్లయితే దిగుబడి మరియు గింజ నాణ్యత మెరుగుపడుతుందని తెలియజేశారు.అలాగే రైతులు తప్పనిసరిగా అపఫర్ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, తద్వారా ప్రభుత్వ పథకాలు, రాయితీలు సకాలంలో పొందే అవకాశం ఉంటుందని సూచించారు. పీఎం-కిసాన్ పథకం ద్వారా రైతులకు అందుతున్న ఆర్థిక సహాయం, అర్హతలు, నమోదు విధానం గురించి కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ పథకం పేరు మార్పు దుర్మార్గం...వైస్ షర్మిల



**రాయదుర్గం ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్పుచేయడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ ఏపీసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైస్ షర్మిల మండి పడ్డారు. ఈ మేరకు మంగళవారం అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం లోని ఐదుకల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం నియోజక వర్గ ఇంచార్జి రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథక పరిరక్షణ యాత్ర పాదయాత్ర లో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ముఖ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకం అమలు గురించి ఏ ప్రభుత్వ హయాంలో మేలు జరిగిందని ఆమె అడిగి తెలుసు కున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ గ్రామానికి , ఏ రైతుకు ఏ పని అవసరమో ,గ్రామసభల ద్వారా తీర్మానం చేసి పనులు చేపట్టి ,మేలు చేకూర్చే అవకాశం కల్పించిందని ఆమె గుర్తు చేశారు. పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ లోనే అని అన్నారు.ప్రస్తుత ఎన్డిఎ ప్రభుత్వం ఆ పథకానికి విబిజీ రాంజీ అనే నామకరణం చేసి, ఏ పనులు చేయాలో, ఏ పనులు చేయకూడదో కేంద్రమే నిర్ణయం తీసుకుంటుందట అని ఆమె ఎద్దేవా చేశారు. వేసవి కాలంలో మంచినీరు,మజ్జిగ ఇచ్చే ఏర్పాటు చేసి కూలీలకు పనులు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకున్నారని ఆమె చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా వలస కూలీలను నివారించి,ఉన్న వారిలోనే ఉపాధి కల్పించి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్న లక్ష్యంతో ఆ రోజు జాతిపిత మహాత్మా గాంధీ పేరిట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని తెచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆమె వ్యాఖ్యానించారు.. గ్రామీణ స్థాయిలో రైతులకు ,శ్రామికులకు వర్ప్రదాయినిగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవలసిన భాధ్యత మన అందరిదని ఆమె గుర్తు చేశారు.ఉపాధి హామీ లేకపోతే గతంలో మాదిరిగా గ్రామాలకు గ్రామాలు ఖాళీ అయి వలస వెళ్ళి ,పిల్లలు ఒకచోట, భార్య భర్తలు మరో చోట విడివిడిగా బతకాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకానికి చట్టం తెచ్చి, దిగ్విజయంగా అమలు పరిచి దేశంలోని ప్రతికూలికిఅందగానిలిస్తే , ప్రస్తుతం ఆ పథకానికి బీజేపీ పాలకులు నిర్వీర్యం చేసిందని ఆమె దుయ్య బట్టారు.బీజేపీ ప్రభుత్వానికి కార్పొరేట్ సంస్థలపై ఉన్న మమకారం పేద ప్రజలపై ఏమాత్రం కనికరంచూపించడంలేదని ఆమె ఎన్డిఎ కూటమిని నిలదీశారు.. క్రమ క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని అడ్రస్ లేకుండా ఎత్తేసే వ్యూహ రచనలో ఉన్నట్లుగా ఉందని ఆమె అనుమానం వ్యక్తపరి చారు.10 శాతం ఖర్చు పెట్టడానికి స్తోమత లేని ఏపీ డబుల్ సర్కార్ , ఇక 40 శాతం ఖర్చు పెట్టి ఉపాధి హామీ పథకాన్ని ఎలా అమలు పరుస్తారో చెప్పాలని ఆమె సీఎం చంద్రబాబు ను సూటిగా ప్రశ్నించారు..ఈ కార్యక్ర మంలో రాయదుర్గం నియోజకవర్గంఇంచార్జి గౌనీ ప్రతాప్ రెడ్డి,సీనియర్ నాయకులు వసంత్ కుమార్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, మైనారిటీ నాయకులు మహబూబ్ బాషా, రఫిక్ భాయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అనిల్ కుమార్, జోసెఫ్, తదితర రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైస్సార్సీపీ కార్యకర్త కుటుంబానికి కంచి రెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**సింగనమల ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** తరిమెల గ్రామం, సింగనమల మండలం కు చెందిన వైస్సార్సీపీ కార్యకర్త మునీంద్ర అమ్మకు ఇటీవల హార్ట్ ఆపరేషన్ జరగగా, విషయం తెలుసుకున్న కంచి రెడ్డి ఫౌండేషన్ మానవతా దృక్పథంతో స్పందించింది.ఫౌండేషన్ అధ్యక్షులు కంచి రెడ్డి కరుణాకర్ రెడ్డి, కంచిరెడ్డి భాస్కర్ రెడ్డి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి, రూ.20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కె. కోటీశ్వర్ రెడ్డి, ఆలూరు బాలీ రెడ్డి, ఎల్లూరి కృష్ణారెడ్డి,నిదనవాడ అప్పిరెడ్డి, శంకర్ రెడ్డిమరియు కార్యకర్తలు మహబూబ్ బాషాతదితరులుపాల్గొన్నారు.కష్టసమయంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్న కంచి రెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం.

# నిందితులను వెంటనే అరెస్టు చేస్తాం..

తరిమెలలో తల్లీ కొడుకుల హత్యా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్



**సింగనమల ఫిబ్రవరి 3 మనంన్యూస్ :** శింగనమల మండలం తరిమెల గ్రామంలో నిన్న రాత్రి చోటుచేసుకున్న తల్లికొడుకు హత్యల ఘటనా స్థలాన్ని జిల్లాఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. తరిమెల గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఎల్లమ్మ ఈమె కుమారుడు చిన్నాలను ఆస్తి తగాదాల నేపథ్యంలో నిన్న రాత్రి హతమార్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈ సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ ఘటన స్థలాన్ని శింగనమల సి.ఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ లతో కలిసి స్వయంగా పరిశీలించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఫోరెన్సిక్ ఆధారాలు, రక్తపు మరకలు, ఇతర సాంకేతిక ఆధారాలకు సంబంధించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే... గ్రామస్తులతో మాట్లాడి ఘటనకు దారి తీసిన పరిస్థితులపై వివరాలు తెలుసు కున్నారు.ప్రాథమిక సమాచారం ప్రకారం గత కొంతకాలంగా ఆస్తి సంబంధిత వివాదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నిందితులను గుర్తించి, అత్యంత త్వరితగతిన అరెస్టు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# శింగనమల పోలీస్ స్టేషన్లో వైసీపీ భారీ నిరసన: వినతి పత్రం అందజేత



**సింగనమల ఫిబ్రవరి 3 మనం న్యూస్:** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శింగనమల మండల కన్వీనర్ ఆలమూరు పరంధామారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రం సమర్పించారు.అధిష్టానం పిలుపు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. దాడులపైఆగ్రహంకూటమిప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి వైసీపీ శ్రేణులే లక్ష్యంగా దాడులు పెరిగాయని, వీటిని వెంటనే అరికట్టాలని నేతలు డిమాండ్ చేశారు. భారీ జన సమీకరణ ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. రక్షణ కల్పించాలి: క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటామని, బాధితు లకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఆలమూరు పరంధామారెడ్డిమాజీసమన్వయకర్త ఎం వీరాంజ నేయులు,పేర్కొన్నారు."వైసీపీకార్యకర్తల మనోధై ర్యాన్ని దెబ్బతీయలేరు. దాడులకు పాల్పడే వారిపై చట్టపరమైనచర్యలుతీసుకోవాలి.ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్ ఆలమూరు పరంధామ రెడ్డి, మాజీసమన్వయకర్తఎంవీరాంజనేయులు, బండ్ల పల్లి ప్రతాపరెడ్డి, బొమ్మన శ్రీరామ్ రెడ్డి, జెడ్పిటిసి నీలం భాస్కర్, ఎన్ వి నారాయణ,ఉల్లికల్లు వెంకట నారాయణ,బండిశ్రీనివాసులు,చెన్నంపల్లి నరస య్య, బంగారు అలీ, శివపురం పత్రా వెంకటప్ప, దుదుద్దికుంటభాస్కర్రెడ్డి,శ్రీనివాసులు నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు , ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగ అధ్యక్షులు, మండల సోషల్ విభాగం నాయకులు పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# రాయలసీమ ఎత్తిపోతల పథకం ఏ ప్రాంతానికి అన్యాయం చేసేది కాదు..! అలాంటి పథకం పనులను చంద్రబాబు ఆపేశారు..!

- పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ వద్ద జరిగే బహిరంగ సభకు రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలి
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపు




**అనంతపురం. ఫిబ్రవరి 03 మనంన్యూస్ ప్రతినిధి :** రాయలసీమ ఎత్తిపోతల పథకం ఏ ప్రాంతానికి అన్యాయం చేసే స్కీం కాదని,అలాంటి పథకం పనులను సీఎం చంద్రబాబు ఆపేశారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని జిల్లా వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 5న పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జిల్లా నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు..సాగునీటి హక్కుల కోసం పోరాడాలని,మసిపూసి మారేడు కాయ చేస్తున్న చంద్రబాబు వైఖరిని త్రిప్పికొట్టాలన్నారు.వైఎస్. జగన్ హయాంలో ప్రతినెలా పండగ వాతావరణం ఉండేదని, ఏదో ఒక సంక్షేమ పథకానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసేవారన్నారు. 12 నెలల కేలండర్‌లో తేదీలు ముందుగానే ప్రకటించి ప్రతినెలా ఓ సంక్షేమ పథకాన్ని అమలు చేశారన్నారు. వైసిపి పాలనలో ఐదేళ్లలో 60 పండుగలు చూశామన్నారు. నేడు సీఎం చంద్రబాబు ఎన్నో ఆశలు కల్పించి ఊసూరు మనిపించార న్నారు.ప్రజల కళ్లు బైర్లు కమ్మేలా మేనిఫెస్టోలో పథకాలు రూపొందించారన్నారు. ఆయన చెప్పేవన్నీ ఆచరణకు సాధ్యం కానివన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు అమరావతి పేరుతో పెద్ద ఎత్తున దందాకు తెరతీశారని ఆయన ఆరోపించారు. అమరావతి పేరుతో లబ్ధి పొందుతుండేది చంద్రబాబు, ఆయన మంత్రులు, ఆయన వర్గీయులేనని అన్నారు.. మరి రాష్ట్రానికి సంపద ఎక్కడ సృష్టించారని ఆయన ప్రశ్నించారు. కేంద్రానికి పంపాల్సిన మన రాష్ట్రవాటాను సీఎం పట్టించు కోవడం లేదన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి రాష్ట్ర వాటాను 40 శాతం డిపాజిట్ చేయాల్సి ఉండగా,ఈ వాటాను పంపితేనే కేంద్రం నిధులు మంజూరు చేస్తుంద న్నారు. అయితే రాష్ట్ర వాటా ఇప్పటిదాకా పంపలేదన్నారు. ఫలితంగా రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కనుమరగయ్యే ప్రమాదం ఉందన్నారు. అమృత్, జలజీవన్ మిషన్ పథకాలదీ ఇదే పరిస్థితియని చెప్పారు. 3 లక్షల కోట్ల ఇళ్లు రద్దయ్యాయన్నారు. నిర్మాణాలు ప్రారంభమై అవి ఏ దశలో ఉన్నా కేంద్రం నిధులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు.ఒక్కో ఇంటికి కేంద్రం లక్షా 50 వేలు ఇవ్వాల్సి ఉందన్నారు. రాష్ట్రం ప్రతి ఇంటికి రూ. 30 వేలు ఇస్తుందన్నారు.ఇప్పటి దాకా రాష్ట్ర వాటాగా కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్రం విడుదల చేసిన నిధులనే ఒక్కో ఇంటికి రూ. 1.80 లక్షల చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. రాష్ట్ర వాటా ఇవ్వలేదనే విమర్శ కేంద్రం చేస్తోందన్నారు.. కేంద్రం ప్రత్యేక యాప్ తీసుకొచ్చిందని ఇందులో రాష్ట్రం 20 లక్షలకు సంబంధించిన వాటా రూ. 6 కోట్లు డిపాజిట్ చేస్తేనే కేంద్ర ప్రభుత్వం తన వాటాను విడుదల చేస్తుం దన్నారు.మార్చి 31లోగా చెల్లించకపోతే ఆ తర్వాత కేంద్రం రూపాయి కూడా విడుదల చేయదన్నారు. 1.0లో ఒక్కో ఇంటికి రూ. 30 వేలు, 2.0లో ఒక్కో ఇంటికి లక్షరూపాయలు రాష్ట్ర వాటాగా పంపాల్సి ఉంద న్నారు. ఇప్పటి వరకూ కేంద్రం ఒక్కరూపాయి కూడా పంపలేదన్నారు.దీన్నిబట్టి చూస్తుంటే రాష్ట్రంలో ఇక ఇళ్ల నిర్మాణాలే జరగవని తెలుస్తోందన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారన్నారు.30 లక్షల ఇంటిపట్టాలిచ్చి ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిన వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి మంచితనాన్ని గుర్తించలేని ప్రజలు నేడు తాము ఎంత నష్టపోతున్నామనేది ఆలోచిస్తు న్నార న్నారు. అవగాహన లేని కొందరు ఎమ్మెల్యేలు విచారణల పేరుతో ఇళ్ల నిర్మాణాలు ఆపారన్నారు. అనంతపురం నగరం, అనంతపురం రూరల్ మండల పరిధి లోని పాపంపేట, కక్కలపల్లి కాలనీ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ఆలమూరు, కొడిమిలో ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు. తాము వైసిపిపాలనలో8వేలమందికి ఇళ్ల పట్టాలిచ్చామ న్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన సంస్థ నుంచి డబ్బులు ఆశించిన ప్రజా ప్రతినిధులు నిర్మాణాలు జరగనీయ కుండా అడ్డుకున్నారన్నారు. విజిలెన్స్ విచారణ పేరుతో పనులు ఆపించారన్నారు.జగనన్నకాలనీల్లో సిమెంటు, ఇసుక, కడ్డీలు, సెంట్రింగ్ మెటీరియల్ దొంగల పాలైంద న్నారు. కోట్లాది రూపాయల విలువైన మిషన్లు ఎందుకూ పనికిరాకుండా పోయే పరిస్థితి దాపురించిందన్నారు. ఇదే విధంగా పరిటాల సునీత రాసిన లేఖ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలను పెట్టుకుని తెలుగుదేశం పార్టీ ఏమి సాధిస్తుందని ఆయన ప్రశ్నించారు.పేదలపై భారం పడకుండా లక్షా 80 వేలతో గృహాలు కట్టించడమంటే అది ఒక పవిత్రమైన కార్యక్రమమన్నారు. దీన్ని అడ్డు కోవడంఎంతవరకుసమంజసమనితోపుదుర్తి ప్రశ్నించారు. ఇలా చేసి గడిచిన 20 నెలల్లో ఏమి సాధించారన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్లు నిర్మించుకోలేని పేదలకు ప్రభుత్వమే 'ఆప్షన్3' ద్వారా నిర్మించి ఇచ్చిందన్నారు. ఈ ఏడాది మార్చి తర్వాత ఈ ఆప్షన్3 ఉండదన్నారు.. లబ్ధిదారులే ఇళ్లు నిర్మించుకోవాల్సి ఉంటుందన్నారు. ఇందుకు దీనికి పరిటాల సునీత, అసమర్థ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ బాధ్యత వహించాలన్నారు.తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఇళ్ల నిర్మాణాలను అడ్డుకుంటున్న పరిటాల సునీతను అసమర్థ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఎదురించాలన్నారు.. ఇలాంటి విధానాలతో రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుపేదల ఇళ్లను కూల్చింది కూటమి ప్రభుత్వమేనని అన్నారు.చంద్రబాబు తీసుకొచ్చిన 3 లక్షల కోట్లు అప్పులు ఏమి చేశారని ఆయన ప్రశ్నించారు. అమరావతిలో ఏమి కట్టాడో...వాటి నుంచి సంపద ఏమి సృష్టించాడో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. రైతుల నడ్డివిరిచే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గాలేరునగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, ఎస్.ఆర్.బీ.సీ కాలువలకు సంబంధించిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు నీళ్లు అందాలంటే శ్రీశైలం డ్యాంలో 881 అడుగుల ఎత్తులో నీళ్లు ఉండాలన్నారు. అది వరద రోజుల్లో తప్ప తక్కిన రోజుల్లో సాధ్యం కాదన్నారు. తెలంగాణలో 800 అడుగులకు దిగువన నీళ్లున్నప్పుడే పాలమూరు కొండారెడ్డి, దిండి ప్రాజెక్ట్‌ల ద్వారా తోడుకునే వ్యవస్థను ఏర్పాటు చేసుకు న్నారు. ఆ మేరకు మనకు కూడా హక్కుగా ఉన్న వాటా కోసం 800 అడుగులకు దిగువన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రేవంత్‌రెడ్డితో కుమ్మక్కైన చంద్రబాబు పనులు జరగ కుండా ఆపడం చాలా దుర్మార్గమన్నారు. 2024కు పూర్వం తెలంగాణ టీడీపీ వారితో ఎన్‌జీటీలో చంద్రబాబు కేసులు వేయించారని, ఫలితంగానే ఎన్‌టీజీ నుంచి నోటీసులువచ్చినాకనీసంస్పందించడం లేదన్నారు. అనం తపురం జిల్లాకు కూడా తీవ్రమైన నష్టం జరుగుతోం దన్నారు. హంద్రీనీవా చివరి ఆయకట్టు ప్రాంతాలైన చిత్తూరు, రాయచోటి జిల్లాలకు నీళ్లు ఇవ్వడం ఇబ్బందిగా మారిందన్నారు. గండికోట నుంచి గాలేరు నగరి ప్రాజెక్ట్ ద్వారా హంద్రీనీవాకు లింకు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని జగన్ తీసుకొచ్చారన్నారు. 50 శాతం పనులు కూడా పూర్తయ్యాయన్నారు.ఇది పూర్తయితే అనంతపురం, కర్నూలు జిల్లాలకు 20 టీఎంసీల నీరు ఆదా అవుతుం దన్నారు. హంద్రీనీవా కాలువను 40 టీఎంసీల నుంచి 63 టీఎంసీలకు వెడల్పు చేస్తామని గతంలో చంద్రబాబు చెప్పారన్నారు. జగన్ హయాంలో పనులు కూడా జరిగా యన్నారు.ఇది పూర్తయితే 63 టీఎంసీలు అనంతపురం, కర్నూలు జిల్లాకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ ప్రాజెక్టును కూడా చంద్రబాబు ఆపేశారన్నారు.అన్నింటా వైఫల్యం చెందిన చంద్రబాబు ప్రజల దృష్టిని మళ్లించేం దుకుతిరుపతి లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చాడన్నారు. లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని సిట్ కూడా స్పష్టమైన నివేదిక ఇచ్చిందన్నారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ ల ఇళ్లపై దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రేపొద్దున ప్రభుత్వం మారితే ఇదే వైఖరి కొనసాగితే ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు.. 201924 మధ్య ఇలానే చేశామా?. తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఈ విధానాన్ని ఖండించాలన్నారు.విమర్శనుఎదుర్కోలేక దాడులకు పూను కోవడం మంచిది కాదన్నారు. దేవుడిని రాజకీయానికి వాడుకోవడంతప్పుయనిఆయనపేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా తన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలన్నారు.

# తిరుమల లడ్డూ విషయంలో దుష్ప్రచారం తగదు

- అసత్య ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి
- టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో వైసీపీ నేతల ఫిర్యాదు
- కూటమి ప్రభుత్వ కుట్రలను భక్తులు గమనించాలి



**అనంతపురం, ఫిబ్రవరి 03 మనం న్యూస్ ప్రతినిధి :** పవిత్రమైన తిరుమల లడ్డూ విషయంలో అసత్య, ఆధార రహిత ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్,నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, వైసీపీ బీసీ సెల్ నగర అధ్యక్షులు లక్ష్మన్నలు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, వైఎస్ ఆర్‌సీపీ నాయకులతో కలిసి అనంతపురంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు అందజేశారు. సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ తదితరులు రాజ్యాంగ బద్ధమైన, కార్యనిర్వాహక పదవుల్లో ఉండి తిరుమల తిరుపతి దేవస్థానాల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు, ఆవు కొవ్వు, చేప నూనె కల్తీ జరిగిందని నిర్ధారణకాని ఆరోపణలు చేశారన్నారు.ఇందుకు సంబంధించిన వీడియోలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను ఎస్ఐ రామకృష్ణకు వైసిపి నేతలు అందజేశారు. తిరుమల లడ్డూకు సంబంధించి ల్యాబ్ నివేదికలు, తుది విచారణ ఫలితాలు, చట్టపరంగా స్థిరపడిన ఆధారాలను ప్రజల ముందు ఉంచకుండా ఆధారరహిత వ్యాఖ్యలు చేస్తున్నార న్నారు.ఈ తరహా ప్రకటనలు చేయడం వల్ల భక్తుల మనో భావాలు దెబ్బతిన్నట్లు వారు తెలిపారు. లడ్డు ప్రసాదం పవిత్రతను ప్రశ్నించే విధంగా చేసిన ఆరోపణలు ప్రజా భావోద్వేగాలు, మత సామరస్యం, సామాజిక శాంతిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం ప్రకటనల కారణంగా భక్తులు, ప్రజలు వర్గాలుగా విడిపోయి, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో తీవ్ర వాగ్వాదాలు, ఘర్షణలు చోటు చేసుకునే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. తిరుమలలడ్డూ విషయంలో నిజంగా ఏదైనా అనుమానం, ఆందోళన ఉంటే దానిని చట్టబద్ధమైన విధానాలు, గోప్య విచారణ, అర్హత కలిగిన చట్టబద్ధ సంస్థల ద్వారా మాత్రమే పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండా సంచలనాత్మక ప్రజా ప్రకటనలు, మీడియా బ్రీఫింగ్‌ల ద్వారా చేయడం తగదన్నారు. తిరుమల లడ్డూ విషయంలో వచ్చిన ఆరోపణలపై సుప్రీంకోర్టు సీబీఐ నేతృత్వంలో దర్యాప్తు చేయాలని ఆదేశించిందని వారు గుర్తు చేశారు. దర్యాప్తు సంస్థ విచారణలో తిరుమల ప్రసాదంలో ఎలాంటి జంతు కొవ్వు కలపలేదని ల్యాబ్ నివేదికలో పేర్కొన్న విషయాన్ని ఎస్ఐ రామకృష్ణకు వారు వివరించారు. ఇదే సమయంలో జనవరి 30న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, కొంతమంది టీటీడీ బోర్డు సభ్యులతో కలిసి ఒక ప్రెస్ మీట్ నిర్వహించారన్నారు. సీబీఐ సిట్ దాఖలు చేసిన అదనపు చార్జ్‌షీట్ వెలుగులోకి వచ్చిన అనంతరం మాజీ సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డితో పాటు ఆయనతో సంబంధం ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని అవమానకర, అసత్య ప్రచారాలు చేయడమే కాకుండా భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నారన్నారు. తాము అందజేసిన ఫిర్యాదును నమోదు చేసి ప్రజా వేదికల్లో అందుబాటులో ఉన్న వీడియో ప్రకటనలతో పాటు సంబంధిత సమా చారాన్ని పరిశీలించి, ప్రజా శాంతి, సామరస్యం, క్రమ శిక్షణకు మరింత భంగం కలగకుండా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆ తర్వాత వాసంతి సాహిత్య, నరసింహులు, లక్ష్మన్నతో పాటు మేయర్ వసీం, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, మహిళా విభాగం నగరఅధ్యక్షురాలుసాకేచంద్రలేఖమీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను భక్తులు గమనిం చాలని కోరారు. తిరుమల లడ్డూ విషయంలో సీబీఐ సిట్ నివేదికవచ్చాకప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అవాస్తవాలతో ఫ్లెక్సీలు వేయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. మతపరమైన అంశాలపై సరైన ధ్రువీకరణ, చట్టబద్ధ ఆధారాలు లేకుండా బాధ్యతా రహితంగా ప్రకటనలు చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు మరోసారి అలాంటి ప్రకటనలు పునరావృతం కాకుండా చూడాల న్నారు. కార్యక్రమంలో వైసీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, ఓబిరెడ్డి, సైఫుల్లా బేగ్, కార్పొరేటర్లు శ్రీనివాసులు, గురు శేఖర్ బాబు, సంపంగి రామాంజనేయులు, కమల్ భూషణ్, అనిల్ కుమార్ రెడ్డి, రాజేశ్వరి, వై.లక్ష్మీదేవి, దుర్గాదేవి, లావణ్య, హసీనా, అబూసులెహ, రహంతుల్లా, ఇషాక్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెన్నోబుళేసు, బూత్ కమిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, వైయస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలుమూరు శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీనేతలు సుబ్బయ్య, చింతకుంట మధు, సాకే కుల్లాయి స్వామి, నాగార్జున రెడ్డి, రవీంద్ర, సుకేశ్, రాజు, పవన్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్, జగదీష్, కిశోర్, రామచంద్ర, బింధుప్రియ, నరసింహారెడ్డి, వినిత్, తనిషా, ఉదయ్, ఫయాజ్, దాదా ఖలందర్, దాదు, షంషుద్దీన్, మహబూబ్ బాషా, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.